ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 19, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## భద్రాద్రి దేవస్థాన అర్చకులపై సస్పెన్షన్ వేటు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రధానార్చకుడిగా విధులు నిర్వహిస్తున్న పొడిచేటి సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు పీ.టీ.వీ.సీతారాంలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్

2వ పేజీలో...





## బఫర్‌జోన్ ఆక్రమణల కూల్చివేతకు నోటీస్ అవసరం లేదు

### రాజ్యాంగ అధికరణల్లో ఇది స్పష్టంగా ఉన్నది

### సుప్రీంకోర్టు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది

### తెలంగాణా హైకోర్టు తాజా సంచలన తీర్పు



అశ్వారావుపేట-ప్రభాతవార్త : ప్రస్తుతం రాష్ట్రమంతా చెరువులు-కుంటలు వాటి ఆక్రమణలు, కూల్చివేతల అంశం చుట్టూనే తిరుగుతున్నది. ఈ పరిస్థితుల్లో మన తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమైకూర్చుంది. బఫర్‌జోన్‌లోని నిర్మాణాల కూల్చివేతలపై సంబంధిత ప్రభుత్వాధికారులు ఆక్రమణదారులెవరికీ ముందస్తు నోటీస్‌లు ఇవ్వనవసరం లేదని గౌరవ జస్టిస్ టి.వినోద్‌కుమార్ బెంచ్ తేల్చి చెప్పడం గమనార్హం.

8 లో..



## ఐడీఓసీలో అవినీతి తిమింగలం

కొత్తగూడెం, సెప్టెంబర్ 18 – ప్రభాతవార్త: హవ్వా... నిన్న మొన్నటి వరకు మండల స్థాయిలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకుంటు ఏసీబీకి చిక్కిన అధికారులు అంటూ వార్తలు వింటున్న తరుణంలో ఏకంగా జిల్లా కేంద్రానికి తలమానికంగా ఉన్న ఐడీవోసీలో కూడా అవినీతి తిమింగలాలు ఉన్నాయనే విషయం బయటికి రావడంతో జిల్లా ప్రజలు అవాక్కయ్యారు. ఈ విషయం తెలిసిన వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో, ఎక్కడో మారుమూలన అంటే ఏమో అనుకోవచ్చు కానీ... ఏకంగా కలెక్టరేట్‌లో కూడా లంచం తీసుకోవడం మొదలుపెట్టారంటే ... ఇంకేముంది లంచం తీసుకునే అధికారులు

- ఉలిక్కిపడ్డ అన్ని శాఖల అధికారులు
- రూ.1.14 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి
- ఏసీబీ అదుపులో హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ
- ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వండి
- మీ వివరాలను గోప్యంగా ఉంచుతాం : ఏసీబీ డీఎస్పీ రమేష్
- కలెక్టర్ సార్... పెండింగ్ ఫైళ్లపై దృష్టి సారించండి...

2వ పేజీలో...

## అవినీతి, అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు

### - విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సీఎండీ బలరాం



16 లో..

## సైనిక శిబిరంలో.. కాల్పుల కలకలం

### -ఇద్దరు జవాన్‌లు మృతి

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌ఘడ్‌లోని బలరాంపూర్ జిల్లా సమారి పోలీసు స్టేషన్ పరిధిలోని భూతాహి క్యాంపు నందు సైనిక శిభిరంలో కాల్పులు కలకలం రేపాయి. సీఏఎఫ్ సైనికుడు అజయ్ సిదర్ తన సహచరులపై జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మరణించగా, ఇద్దరు గాయపడ్డారు.



2 లో..

## సత్తుపల్లి నుండి ఏటా సింగరేణికి రూ.2600 కోట్లు లాభాలు

### తెలంగాణకే తలమానికగా సత్తుపల్లి " గనులు "

### ప్రతిరోజు 43వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి

### ముందుకు సాగని జిఎం కార్యాలయం నిర్మాణాలు

### ఇబ్బందులు పడుతున్న కార్మికులు, ప్రజలు

సత్తుపల్లి, ప్రభాతవార్త:



3 లో..

# ఐడీవోసీలో అవినీతి తిమింగలం...

(మొదటి పేజీ తరువాయి..)



ఎక్కడున్నా పర్వాలేదులే... వారి జేబులు నిండుతాయన్న విషయాన్ని ఈ అధికారి నిజం చేసి మరీ నిరూపించారు. కేవలం ఒక సంతకం చేయడానికి ఏకంగా రూ.1.14 లక్షలు లంచం తీసుకోవడమంటే మాటలా మరీ... సర్కార్ కొలువుకు ఉన్న డిమాండ్ ఆ మాత్రం ఉండాల్సిందే అంటూ ప్రజలు యద్దేవ చేస్తున్నారు. కేవలం బిల్లులు జారీ చేయడానికి ఆ అధికారి సంతకం కోసం వచ్చిన వారి వద్ద నుంచి లక్షల్లో డిమాండ్ చేసిన ఆ ప్రబుద్ధుడు ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. "నీ పాపం పండెను నేడు... నీ భరతం పడతా చూడు...నీ పాలిట యముడ్ని నేను... నీకు కరెక్టు మొగుడ్ని నేను"... అన్నట్లు సినిమాలో పాటను అచ్చం నిజం చేస్తూ ఏసీబీ అధికారులు సదరు అధికారిని పట్టుకోవడంతో అవినీతి తిమింగలం గుట్టు రట్టైంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి....

కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. జిల్లా ఉన్నతాధికారి కలెక్టరేట్ ప్రాంగణంలోని తన ఛాంబర్‌లో లంచం స్వీకరిస్తూ పట్టుబడటం సంలచనంగా మారింది. కొత్తగూడెం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ తన కార్యాలయంలో రూ.1.14 లక్షలు లంచం స్వీకరిస్తూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. జిల్లాలో రైతుల కోసం డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు నిర్వహించిన కంపెనీలకు ప్రభుత్వం బిల్లులకు సంబంధించన ఫైల్ క్లియరెన్స్‌కు సంబంధించిన వ్యవహారంలో సూర్యనారాయణ లంచం డిమాండ్ చేశారు. ప్రస్తుత పనులతో పాటు గతంలో మహబూ బాబాద్‌లో చేసిన పనులకు సైతం ప్రస్తుతం డిమాండ్ చేశాడు. బిల్లులకు సంబంధించి 2 శాతం లంచంగా రూ.1.14 లక్షలు ఇవ్వాల్సిందిగా కంపెనీ ప్రతినిధులకు తెలిపాడు. లంచం ఇచ్చేందుకు విముఖతతో సదరు కంపెనీ ప్రతినిధులు ఏసీబీని ఆశ్రయించారు. లంచం డబ్బులతో ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులు రంగంలోకి దిగారు. డబ్బులు ఇస్తున్న క్రమంలో రెడ్ హ్యాండెడ్‌గా డీఎస్పీరి రమేష్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నా డు. సూర్యనారాయణను అదుపులోకి తీసుకు న్నారు. సాక్షాత్తు కలెక్టరేట్‌లో ఏసీబీ దాడులు సంలచనంగా మారాయి.

**- కలెక్టర్ సార్... పెండింగ్ ఫైళ్లపై దృష్టి సారించండి...**

సాక్షాత్తు ఐడీవోసీలోనే లంచం తీసుకుంటూ అధికారి పట్టుబడటంతో జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు చర్చనీయాంశమైంది. కలెక్టర్ సార్ అన్నిశాఖలపై జర నజర్ పెట్టండి అంటూ ప్రజలు కోరుతున్నారు. అన్ని శాఖల్లో పెండింగ్ ఫైళ్ల విషయంపై దృష్టి సారిస్తే బాగుంటుందని, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో సదరు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ లంచాలకు తెరలేపుతున్నారని, అన్ని శాఖలపై సమీక్షించి పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయమని కలెక్టర్ ఆదేశిస్తే మున్ముందు ఇలాంటి తిమింగలాలు ఎవరు లంచం తీసుకునేందుకు ముందురారని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేసి ఎవరైనా కలెక్టరేట్‌లో లంచం అడిగితే... రూ.10 నుంచి ఆపైన ఎంతైనా సరే ప్యూన్ నుంచి ఉన్నతస్థాయి అధికారి వరకు ఎవరైనా లంచం అడిగితే వెంటనే వారిని నిలదీసి తమకు ఫిర్యాదు చేయవచ్చు అంటూ కలెక్టర్ బోర్డును ఏర్పాటు చేయిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ప్రజలు కోరుకుంటున్నారు.

**- ఎవరైనా లంచం అడిగితే వెంటనే మాకు తెలియజేయండి... : ఏసీబీ డీఎస్పీ రమేష్**

జిల్లా హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి ఇన్‌స్టాలేషన్ కోసం బిల్లులు రావాలంటే సదరు అధికారి సంతకం తప్పనిసరిగా కావాలి. ఆ అధికారి సంతకం చేస్తేనే సదరు కంపెనీకి బిల్లులు మంజూరవుతాయి. ఆ ఫైల్‌ను కలెక్టర్‌కు సబ్మిట్ చేయడానికి సదరు అధికారి రూ.1.14 లక్షలు డిమాండ్ చేశారు. గతంలో మహబూబాబాద్‌లో కూడా పనిచేశారు. గతంలో ఇదే కంపెనీ మహబూబాబాద్‌లో పనిచేసినప్పుడు రూ.85 వేలు లంచంగా తీసుకున్నారు. ప్రస్తుతం ఈ జిల్లాలో రూ.29 వేలు మరలా లంచం అడిగారు. రెండు కలిపి రూ.1.14 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. మిమ్మల్ని ఏ అధికారి అయినా లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సంప్రదించవచ్చు. ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటాం. ప్రస్తుతం ఏసీబీ మరింత చురుగ్గా పనిచేస్తోంది. మీ వివరాలను గోప్యంగా ఉంచుతాం. మీరు ఫిర్యాదు చేయడం వల్ల మీ పని ఆగిపోతుందేమోనన్న అనుమానం అస్సలు పెట్టుకోకండి. మీ పని సవ్యంగానే జరుగుతుంది. లంచం తీసుకునే అధికారులను ప్రోత్సహించకండి. మీకు ఎల్లప్పుడు మేం తోడుగా ఉంటాం.



## శ్రామికుల సంయుక్త శాఖల మహాసభ

**ఇల్లందు, టౌన్ ,ప్రభాతవార్త,సెప్టెంబర్ 18:**

ఇల్లందులోని స్థానిక ఏలూరి భవన్‌లో బిల్డింగ్ వర్కర్స్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల శ్రామిక మహిళా శాఖల మహాసభల ఏలూరి భవన్‌లో వెంకటమ్మ ,నాగరాజు, సాధిక్‌ల అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ మహసభలలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి పాల్గొని మట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోని వచ్చిన బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కోసం చేసింది ఏమి లేదన్నారు. ఈ నెల 23న బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమం కోసం ఏర్పడ్డ వెల్ఫేర్ బోర్డ్ పనులు కోసం ఈ నెల 23న ఛలో హైదరాబాద్ జయప్రథం చేయాలని కోరారు. ఈ మహసభలో మండల కార్యదర్శి అబ్దుల్ నబి, తాళ్ళూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఈసం వెంకటమ్మ, సుల్తానా, లక్ష్మి, ఆలేటి కిరణ్, ఫాతిమా , ఉమా, నాగరాజు, మహమూద్ లక్ష్మణ్, భద్రు,శ్రీను, యాసిన్, రాజేష్, సాధిక్, బబ్లూ, ఐలయ్య, పవన్ పాల్గొన్నారు.

## ఆటో క్యాబ్ ప్రైవేట్ మోటార్స్ డ్రైవర్స్, వర్కర్స్, రాష్ట్ర 3వ మహాసభను జయప్రథంలో చేయండి

**రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య**



**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త,సెప్టెంబర్ 18:**

ఈ నెల 22 ,23 తేదిల్లో జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర ఆటో క్యాబ్, ప్రైవేట్ మోటార్స్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రథం చేయాలని ఆ సంఘం రాష్ట్ర 3వ మహాసభను జయప్రథంలో చేయాలని కంచర్ల జమలయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ సజీర్ అహ్మద్‌లు అన్నారు. మహాసభల విజయవంతం చేయాలని బుధవారం కొత్త బస్టాండ్ అవుట్ గేట్ ఆటో వద్ద పోస్టర్ ఆవిష్కరించి జీపు జాతా వచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఉచిత బస్సు రవాణా సుదుపాయం కల్పించడం ద్వారా ఆటో కార్మికులు బ్రతుకులు తీవ్ర ఇబ్బందుల్లోని వెళ్ళాయని తెలిపారు. ఎన్నిక మ్యానిపెస్టోలో పెట్టిన విధంగా క్యాబ్ ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. ఏడారికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయకపోవడం అన్యాయమని, వెంటనే ఆ నిధులను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రేటర్ హైదరాబాద్ 20వేల కొత్త ఆటోలకు పర్మిషన్లు ఇవ్వాలని ఓలా ఊబర్,ర్యాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్‌ను నిషేదించాలన్నారు. ఆటో క్యాబ్మటర్ చార్జీలు పెంచాలని, ప్రమాదభీమా రూ.10 లక్షలకు పెంచి సాథరణ మరణాలను కూడా వర్తింపజేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దాసరి రాజారామ్, ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బత్తుల సత్యనారయణ, ఏఐటీయూసి డివిజన్ అధ్యక్షులు జంగంపల్లి మోజేస్,హమాలీ వర్కర్స్ యూనియన్ బైరవేని సదానందం పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థాన అర్చకులపై సస్పెన్షన్ వేటు

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్తర్వుల మేరకు సస్పెండ్ చేయడం జరిగిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను రమాదేవి వివరిస్తూ ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం పరిధిలోని పోలీసు స్టేషన్‌లో వారిద్దరిపై లైంగిక వేధింపుల కేసు నమోదు అయిన విషయాన్ని గోప్యంగా ఉంచడంతో చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

## సైనిక శిబిరంలో కాల్పుల కలకలం

(మొదటి పేజీ తరువాయి..)



మృతిచెందిన జవాన్లు రూపేష్ పటేల్, సందీప్‌పాండేగా గుర్తించారు. గాయపడిన సైనికులను పోలీసు ఉన్నతాదికారులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ అగర్వాల్ సంఘటన స్థలానికి చేరుకుని కాల్పులు జరిపిన కానిస్టేబుల్ అజయ్ సిదర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## రక్తహీనత, షోషకాహారం అవగాహన

**ఇల్లందు ప్రభాతవార్త,సెప్టెంబర్ 18:**

షోషకాహారం మహోత్సవం సందర్భంగా బుధవారం పరదేశి బస్తి 1లో అంగన్వాడి కేంద్రంలో రక్తహీనత షోషకాహారం హెల్త్ ఆఫీసర్ సిహెచ్‌ఓ స్వర్ణలత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తహీనత రాకుండా ఉండాలంటే షౌష్టింకాహారం తీసుకోవాలని సూచించారు. రక్తహీనత వల్ల వచ్చే వ్యాధులు ఇబ్బందులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏన్ఎం కనకరత్నం, లలిత ఆశా వర్కర్ విమలాదేవి ఏడబ్ల్యు టీఎస్ ధనలక్ష్మి మాధవి బాలికలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచం వెదురు దినోత్సవం

**గుండాల,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

ప్రపంచ వెదురు దినోత్సవం సెప్టెంబర్ 18 సందర్భంగా గుండాల మండలంలోని మేదరి కులస్తులు వెదురు దినోత్సవంను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు యణమన గండ్ల రాజేందర్, గుండాల మండల సంఘం సభ్యులు వాసం నాగేశ్వరరావు, వాసం నాగమణి, శివచచ సమ్మయ్య, పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**టేకులపల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 18:**

టేకులపల్లి మండలంలోని బేతంపూడిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను టేకులపల్లి ఎస్ఐ పీ సురేష్ విశ్వాసనియ సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. బేతంపూడి రేషన్ డీలర్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన తొమ్మిది క్వింటాల రేషన్ బియ్యంను పట్టుకొని సీజ్ చేసీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

## సీతారం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వీరభద్రం**

**టేకులపల్లి, ప్రభాతవార్త,సెప్టెంబర్ 18:**

సీతారం ఏచూరి ఆశయాలను సాధనకు కృషి చేద్దమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వీరభద్రం అన్నారు.టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో సీతారం ఏచూరి సంస్మరణ సభ బుధవారం నిర్వహించి మాట్లాడారు... బారతదేశంలో స్వచ్ఛమైన రాజకీయాలను పట్టంగట్టి రాజకీయాల్లో గగనతాల నిలిచిన మేదవి అని కోనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్, ఉదయ్, అరుణ్, పాల్గొన్నారు.

# విద్యార్థులకు భాగం ఫౌండేషన్ చేయూత




**చింతకాని, ప్రభాతవార్త :**
భాగం ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ పాఠశాల విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు చింతకాని మండలం, చిన్న మండవ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం బెల్టులు, టైలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 9.5 గ్రేబ్ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి 10 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామన్నారు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ప్రత్యేక తరగతులలో అందించే అల్పాహారానికి ఆర్థిక చేయూతని ఇస్తామన్నారు ప్రభుత్వ పాఠశాలలలో చదివి అమెరికా లో నేను మంచి ఉద్యోగం చేస్తున్నానని, చదువుకుంటే ఏదైనా సాధించగలం అనే సంకల్పం మీలో ఉండాలని విద్యార్థులకు సూచించారు మీరు కూడా ఇదే పాఠశాల నుండి మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిస్తే మరో 10 వేలు ప్రోత్సాహక నగదు విద్యార్థులకు అందజేస్తామన్నారు విద్యాపై మక్కువతో రాణించే విద్యార్థులకు భాగం ఫౌండేషన్ చేయూతనిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కాశిమాల లక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు, ఉపాధ్యాయులు పుల్లారావు, ఖాన్, నాగేశ్వరావు, రత్న కుమారి, కుసుమవతి గారు పూర్వ విద్యార్థులు గుండ్ల రాంబాబు, ఆత్మకూరి రవి కుమార్ పర్చగాని సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభ పరిశీలన



**చింతకాని,సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**
జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ మండలములో పలు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను పరిశీలించిన రుతోలుత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లచ్చగూడెం హై స్కూల్ లో ప్రార్ధనలో పాల్గొన్నారు. విద్యార్థుల సామర్థ్యములను పరిశీలించి విద్యార్థుల నోటుపుస్తకములు వ్రాసినతీరు ఉపాధ్యాయులు వాటిని సరిచూచున్నది లేనిది గమనించారు 5వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల తరగతిని బోధించారు విద్యార్థ్వాల అభినందించిన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ ఉపన్యాసము చేసి, స్వచ్ఛత హిసేవ కార్యక్రమములో భాగముగా పాఠశాల విద్యార్థులకు విర్వహించబడుచున్న స్వచ్ఛత క్విజ్ కార్యక్రమములో పాల్గొన్నారు. రేపటినుండి జరగనున్న మండల స్థాయి విద్యార్థుల క్రీడల ఏర్పాట్లను, దాతల సహకారముతో నిర్మించబడుతున్న వంటగదిని పరిశీలించి దాతలకు ధన్యవదములు తెలియజేసారు. కెజిబివి చింతకానిలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యములను, సిలబస్ బోధనను పరిశీలించి వారికి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమగుటపై పలు సూచనలు చేసినారు తదనంతరం రికార్డులను, కిచెన్ మరియు స్టోర్ రూంను పరిశీలించారు. ప్రతి బుధవారం పిల్లలతో భోజనం కార్యనరకములో భాగంగా విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేసినారు. కార్యక్రమములో జెట్‌పిఎచ్ఎస్ లచ్చగూడెం ప్రధానోపాధ్యాయులు హుస్సేన్, ఎమ్‌పిపిఎస్ లచ్చగూడెం ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్, కెజిబివి, చింతకాని ప్రత్యేకాధికారిని కాంతకుమారి పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి నుండి ఏటా సింగరేణికి రూ.2600 కోట్లు లాభాలు

### -తెలంగాణకే తలమానికగా సత్తుపల్లి " గనులు " -ప్రతిరోజు 43వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి
### -ముందుకు సాగని జిఎం కార్యాలయం నిర్మాణాలు -ఇబ్బందులు పడుతున్న కార్మికులు, ప్రజలు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**
సత్తుపల్లి బొగ్గు గనులు తలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిశాయి. ఇక్కడ వున్న జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు, కిష్టారం ఓపెన్ కాస్టుగనుల నుండి యావత్ తెలంగాణా రాష్ట్రంలో ఉన్నటువంటి గనులన్నింటిలో కన్నా అత్యధికంగా ఇక్కడ రోజుకు 43 వేల టన్నుల రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి అవుతుంది. ప్రతి ఏటా పై రెండు బొగ్గు గనుల నుండి ఉత్పత్తయ్యే బొగ్గు ద్వారా సింగరేణి సంస్థకు రాష్ట్రంలో అత్యధికంగా లాభాలు ఈ గనుల ద్వారా రూ. 2600 కోట్లు లాభాలు తెచ్చిపెడుతున్నాయి. ఇన్ని లాభాలు తెచ్చి పెడుతున్న సత్తుపల్లి ప్రాంతంలో జనరల్ మేనేజర్ కార్యాలయం లేకపోవడం వల్ల ఉద్యోగులు, కార్మికులు పలు రకాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జిఎంను కలవడానికి. 60 కి. మీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం వెళాల్సి వసుత్తది. ఇంత దూరం వెళ్లినా ఒక్కో సారి జిఎం కలవని సందర్భాలు కోకొల్లలు ఉన్నాయని కార్మికులు, ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తితోపాటు సింగరేణి సంస్థకు రాష్ట్ర స్థాయిలో అత్యధికంగా లాభాలు తెచ్చి పెడుతున్నా సత్తుపల్లికి జిఎం కార్యాలయం కావాలని నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కిష్టారం వైజంక్షన్ సమీపంలో 2022, అక్టోబర్ 10న జిఎం కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. రెండేళ్లు కావొస్తున్నా ఈ జిఎం కార్యాలయ భవనం నేటికీ ఈ భవన నిర్మాణాలు నత్త నడక నడుస్తూ నిర్మాణాలు పూర్తి కావడం లేదని సింగరేణి కార్మికులు, ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి.

**సత్తుపల్లి నుండి రోజుకు 43 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి :**
సత్తుపల్లి జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్ కాస్టు గనుల నుండి ప్రతి రోజు 43 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 19 ఓపెన్ కాస్టు గనులు, 29 భూగర్భ గనులు మొత్తం 48 బొగ్గు గనుల కన్నా అత్యధికంగా సత్తుపల్లిలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి అవుతుంది. రాష్ట్లలో 6 జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, అసీఫాబాద్ జిల్లాల్లో ఉన్న భూ గర్భ మరియు ఓపెన్ కాస్టు 48 గనులతో పోలిస్తే సత్తుపల్లిలోని ఈ రెండు గనుల్లోనే రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేస్తూ బొగ్గు ద్వారా ఏడాదికి సింగరేణికి రూ. 2600 కోట్లు లాభాలు వస్తున్నాయి. జలగం వెంగళరావు ఓపెన్ కాస్టులో 2000 హెక్టారుల భూ విస్తీర్ణంలో బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, కిష్టారం ఓపెన్ కాస్టులో 413హెక్టారుల విస్తీరణంలో బొగ్గును ఉత్పత్తి చేస్తున్నారు. ఇక్కడ జి. 8 రకం, 13 రకం గ్రేడ్‌ల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి లభ్యమవుతుంది.

**రెండు ఓసీల్లో 1600 మంది ఉద్యోగులు :**
సత్తుపల్లి జలగం వెంగళరావు, కిష్టారం ఓపన్ కాస్టు గనులలో ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగులు 1600 మంది విధులు నిర్వహిస్తున్నారు. జేవీఆర్ ఓసీలో ప్రభుత్వ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు 1000 మంది విధులు నిర్వహిస్తుండగా, కిష్టారం ఓపెన్ కాస్టులో ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు 600 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగులకు ప్రతిరోజు వ్యక్తి గత అవసరాలు మరియు ఉద్యోగ అవసరాలైతేనేమి జనరల్ మేనేజర్ కార్యాలయానికి పనుల పై వెళ్లాల్సి వస్తుంటుంది. వీరితో పాటు సత్తుపల్లి ప్రాంతంలోని వివిధ వర్గాల మరియు రాజకీయ నాయకులు సైతం జిఎంను కలవడానికి వెళ్తుంటారు. రాష్ట్ర స్థాయిలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి లభ్యం అవుతున్న ఈ ప్రాంతంలో బొగ్గు ద్వారా కోట్లాది రూపాయలు లాభాల ఆర్జించి పెడుతున్న ఈ ప్రాంతంలో సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ కార్యాలయ నిర్మాణాలు చేయడంలో జాప్యం చేయడం పట్ల కార్మికులు, ఉద్యోగులు, పలు వర్గాల ప్రజలు సింగరేణి సంస్థ పై తీవ్ర విమర్శలు వెల్లబుచుతున్నారు.

ఇల్లందులో రోజుకు కేవలం 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యే ప్రాంతంలోనే జిఎం కార్యాలయం ఉండగా, రోజుకు 43 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తూ కోట్లాది రూపాయల లభాలు సంస్థకు తెచ్చిపెడుతున్నా సత్తుపల్లి ప్రాంతంలో నేటికి జీఎం కార్యాలయం లేకపోవడం సిగ్గు చేటని కార్మికులు, ఉద్యోగులు విమర్శిస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## తిరువేదులను పరామర్శించిన నాయకులు



**మధిర సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**
అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న జిలుగుమాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకలు తిరువేదుల వెంకటేశ్వరరావును మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. బుధవారం ఆయన నివాసానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, నిడమానూరు వంశీకృష్ణ, ఎర్రగుంట రమేష్, యన్నం కోటేశ్వరరావు తదితరులు ఆయన యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు.

## విశ్రాంత అధికారులకు రెండో విడత ఉచిత గుండె వైద్య శిబిరం




**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలోపి స్తంభాద్రి ఆసుపత్రిలో బుధవారం విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండో విడత ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్షతేజ్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ సంయుక్తంగా శిబిరం ఏర్పాటుకు అవసరమగు సహకారాన్ని అందచేశారు. శిబిరానికి విశ్రాంత అదనపు ఎస్పీలు ఎస్వి ప్రతాపరెడ్డి, ఆర్ సాయిబాబా ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్రాంత పోలీస్ అధికారులు ఉద్యోగులు సిబ్బంది గుండె ఆరోగ్యానికి సంబంధించిన విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ హర్షతేజ ప్రత్యేకంగా చొరవ తీసుకొని తమకు సహకరిస్తున్నందుకు పుష్పగుచ్ఛంనందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం పిఆర్వో ఇసాక్‌పాషా, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**9మందిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :
మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో 9మందిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదైనట్లు సీఐ సతీష్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ నెల 15న మణుగూరు మండలం రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన మర్రి రజితను కులంపేరుతో దూషించి కొట్టడంతోపాటు ఇంటిపై దాడిచేసి ఇంట్లోని వస్తువులు బలవంతంగా తీసుకెళ్లారని బాధితురాలు మంగళవారం ఫిర్యాదు చేసింనట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదుమేరకు చింతా గాయత్రి, గుర్ల స్వరూప, ఉజ్వల, చింతా రాము, బూర్ల సతీష్, గురజాల గోపి, లెనిన్, రామారావు, పాపారావులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదైందన్నారు. ఈ కేసును మణుగూరు డీఎస్పీ బుధవారం సంఘటనా స్థలానికి వెళ్లి విచారించినట్లు ఆయన తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కరకగూడెం,ప్రభాతవార్త:**



కరకగూడెం మండలంలోని అశ్వాపురంపాడు గ్రామానికి చెందిన కోవాసి సురేష్ అను వ్యక్తి డబ్బుల విషయంలో భార్యతో గొడవ పడి మనస్థాపం చెంది పురుగుల మందు తాగి మంగళవారం రాత్రి మృతి చెందగా మృతుడి తల్లి పార్వతమ్మ ఫిర్యాదు మేరుకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కరకగూడెం ఎస్ఐ ఎ రాజేందర్ తెలిపారు..




## క్రాంతి విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో బుధవారం భద్రాచలం మండల సేవల కమిటీ ద్వారా న్యాయ అవగాహణ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భద్రాచలం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భారతదేశం తమ పౌరులకు అనేక చట్టాలను అందించిందని, వీటిపై ప్రతి పౌరుడికి అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని అన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్, బాల కార్మిక నిర్మూలన, ఫోక్సో, బాల్యవివాహాలు, వినియోగదారుల వ్యవస్థ, మాదకద్రవ్యాలు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి అనేక విషయాలపై ఆయన మాట్లాడారు. ఆయా చట్టాలు ఏమి చెబుతున్నాయనే విషయాలను అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యాకలాపాలలో ఉంటే విద్యార్థుల భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందో తెలియజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చైతన్య, పట్టణ ఎస్సై విజయలక్ష్మి, న్యాయవాదులు నాగ అంబేద్కర్, పడిసిరి శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, ఇతర న్యాయవాదులు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడలను విజయవంతం చేయాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే మండల స్థాయి క్రీడలు సెప్టెంబర్ 20వ తేదీన బాలికలకు, 21వ తేదీన బాలురకు జరుగుతాయని మండల క్రీడల కన్వీనర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ.పద్మజ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు వివరాల కొరకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ యం.రమేష్ (8074606654) సంప్రదించాలని తెలియజేశారు.

## రెడ్డిపాలెం గ్రామంలో తొలిసారి రికార్డు ధర పలికిన లడ్డూ వేలం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శాంతి స్కూల్ సెంటర్ నందు శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారికి మహాలడ్డూ వేలం బుధవారం నిర్వహించారు. ఈ వేలంలో తొలిసారి రికార్డు రూ.21వేలు స్థానికులు బాధం అచ్చిరెడ్డి, పోతిరెడ్డి రవీందర్‌రెడ్డి ఇరువురు సంయుక్తంగా రికార్డు ధరకు దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు, అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు, ఆశీర్వచనాలు అందించి వారికి స్వామి వారి మహాలడ్డూను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.



## టీబీ, హెచ్ఐవీ వ్యాధులపై అవగాహన సదస్సు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




టీ.బీ ముక్త్ భారత్ క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం భాగ్య విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ హవీలా అధ్యక్షతన ఆక్టివ్ టీబీ కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం, హెచ్ఐవీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. హెచ్ఐవీ, సెక్స్‌వల్ డిసీజెస్ గురించి సాతి ఎన్జీవో ఔట్రిచ్ వర్కర్స్ వరలక్ష్మి వివరించారు. జిల్లా టీబీ పీపీఎం/ఏసీఎస్ఎం కో.ఆర్డినేటర్ జక్కుల సోమయ్య మాట్లాడుతూ .. రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందలించడం, బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్ళి తెమడ పరీక్ష, ఎక్స్‌రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని తెలియజేశారు. క్షయ వ్యాధిగ్రస్తుడు మందులు వాడుతున్నంతకాలం ప్రతి నెల రూ.500లు పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అనంతరం క్షయ వ్యాధి అనుమానితుల వద్ద నుంచి తెమడ శాంపిల్స్ సేకరించారు. కార్యక్రమంలో భద్రాచలం సెక్యూర్ ఎన్జీవో సిబ్బంది, ఎన్టీఈపీ కీ స్టాఫ్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

**-ఛేదించిన పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్.రావు**

**-5 ద్విచక్రవాహనాలు స్వాధీనం**

**-అభినందించిన ఎస్‌హెచ్‌వో సంజీవరావు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో, చుట్టుపక్కల ప్రాంతాలలో వరుసగా బైక్ చోరీలు జరుగుతున్నాయి. బాధితులు స్థానిక పోలీసుస్టేషన్ ఆశ్రయించగా పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్.రావు ద్విచక్రవాహనాల అపహరణపై డేగ కన్ను వేశారు. ఎట్టకేలకు ముగ్గురు దొంగలను పట్టుకుని బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... బూర్గంపహాడ్ మండలం సారపాకలోని గాంధీనగర్‌కు చెందిన గుగులోత్ శ్రీను, గణేష్, కోర రాజేష్ అనే ముగ్గురు వ్యక్తులు మరొక ఇద్దరితో కలిసి నిలిపి ఉంచిన మోటార్ సైకిళ్ళను ఎంచుకుని వాటిని దొంగలించి, దొంగలించిన వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడ్డారని ఎస్సై వివరించారు. ఇదే క్రమంలో మంగళవారం రాత్రి దొంగతనాలకు పాల్పడుతున్న ఘటనను గమనించి అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురికి రిమాండ్‌కు తరలించగా మరో ఇద్దరు కొరకు గాలింపు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా బుధవారం మరో ఇద్దరు ద్విచక్రవాహన దొంగలను అదుపులోకి తీసుకున్నారు. గాంధీనగర్‌కు అద్దంకి రాఘవన్, కోసలా మిథున్‌లుగా గుర్తించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో సంజీవరావు ఎస్సై పీ.వీ.ఎన్.రావు, సిబ్బందిని అభినందించారు.

## వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ప్రతి వ్యక్తి వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని మోపా ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుధవారం అయ్యప్ప హోటల్ ముదిరాజ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ముత్యాల స్వామిని శాలువాతో సన్మానించారు. పెద్దమ్మతల్లి చిత్రపటానికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదిగి జాతి అభివృద్ధి, ఐక్యత కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు శానబోయిన రాజ్‌కుమార్ ముదిరాజ్, మోపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బూసాని రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, జిల్లా నాయకులు పొన్నం మొగిళి ముదిరాజ్, జెట్టబోయిన రాజు, జక్కుల రాజమౌళి, బండారి ప్రతాప్, సార రాములు, ఒరుగంటి తిరుపతి, ఒల్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఈద్ మిలాద్ ఉత్సవాలు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



ఇస్లాం మతంలో ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగకు ఎంతో ప్రాముఖ్యం ఉందని ఇస్లాం మతం స్థాపించిన చివరిప్రవక్త మహ్మద్ పుట్టిన రోజునే జరుపుకుంటారని ముస్లీం నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త హుస్సేన్ అన్నారు. బుధవారం ముస్లీం సహోదరులతో కలిసి ఆయన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముస్లీం సహోదరులు మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని దైవఘట్టంగా జరుపుకుని భక్తిభావాన్ని చాటుకుంటారన్నారు. అల్లాహూ తరువాత అత్యధికంగా గౌరవించేది ప్రవక్తనే అని, ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌సాబ్, ఎండి రహీమ్, కార్యదర్శి జలీల్, ఎండి యాకుబ్ పాష, ఇమామ్, మహబూబ్‌పాష, ఖాజాపాష, రసూల్, కరిముల్లా, ఆటో సలీం, జల్కర్, తాజుద్దీన్, సలీం, పరుపాటి రాజేందర్, గద్దం శ్రీకాంత్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

తొర్రూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త



సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లయన్ పిడిజి డిస్ట్రిక్ట్ క్యాబినెట్ అడ్వైజర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినంను పురస్కరించుకొని గురువపూజోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ సేవాతరుణి అధ్యక్షురాలు లయన్ మాధవ పెద్ది వాణి అధ్యక్షతన మంగళవారం రాత్రి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, పెద్ద వంగర, దంతాలపల్లి, నెల్లికుదురు, నరి హులపేట మడలాలలో పని చేస్తున్న విద్యా బోధనతో పాటు విద్యార్థుల కోసం వివిధ రకాలుగా కృషి చేస్తున్న ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను మండల ఆఫీసర్ల సలహాల మేరకు ఎంపిక చేసి 12 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు. లయన్ లక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అని తెలిపాఉ. ఈ కార్యక్రమంలో తొర్రూరు, పెద్దవంగర మండల ఎంఎన్‌ఓలు ఎం.బుచ్చయ్య, బుదారపు శ్రీనివాస్, చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎంఎ విజయ్ కుమార్, క్లబ్ జోన్ చైర్మన్ ఆర్ శ్రీదేవి, ఎస్ డబ్ల్యూ సి కోఆర్డినేటర్ టి.శారదా డిస్ట్రిక్ట్ కాబినెట్ చైర్మన్, డా.ఎస్ నాగవాణి ఎంజేఎఫ్, డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబర్ వి.శైలజ ఎంజేఎఫ్, క్లబ్ అడ్మిన్ సెటర్ పి.రజిత, సెక్రెటరీ ఏ.రాధిక, ట్రెజరర్మణి ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ టి.శ్రీదేవి రెడ్డి, ఎంజేఎఫ్, సబిత సేవా తరుణి సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మొత్తంలో గణపతి లడ్డుకు వేలంపాట

ఖానాపురం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

ఖానాపురం మండల కేంద్రంలోని బేకులతండాలో జరిగిన గణపతి లడ్డు వేలం పాటలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి బోడ కలమ్మ-రూప్సింగ్ నాయక్‌లు రూ.1,01,016 రూపాయలకు గణపతి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు వేలం పాట విజేతలు మాట్లాడుతూ బొజ్జ గణపయ్య కరుణ కటక్షంతోనే ఈ లడ్డును సొంతం చేసుకోవడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గణపయ్యను ప్రతి సంవత్సరం ఇలానే భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలని తమ గ్రామంలో పాడిపంటలను, పిల్లాపాపలను చల్లంగా చూడాలని వారు కోరుకున్నారు.

## బయో మైనింగ్ మిషన్ ద్వారా చెత్త శుద్ధి

తొర్రూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

తొర్రూరు మున్సిపాలిటీలో త్వరలో బయో మైనింగ్ మిషన్ ద్వారా ప్రక్రియ ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని హమ్చు తండా యందు మిషన్ ఏర్పాటు కోసం స్థలం పరిశీలించడం జరిగిందని తెలిపారు. చెత్త వ్యర్థాలు వివిధ దశల్లో శుద్ధి అయ్యాక చివరగా వచ్చే బయో ఎర్త్‌ను జీవ ఎరువుగా వినియోగించేందుకు 1.10 కోట్లతో ప్రణాళికలు సిద్ధ చేశామని తెలిపారు. ఈ మిషన్ రోజుకు 350 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేస్తుందని తెలిపారు.

## 25న జిల్లా స్థాయి యువ కళాకారులు, సైన్స్ మేళా

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*

28వ జాతీయ యువజనోత్సవాలు సందర్భంగా జిల్లాస్థాయి యువ కళాకారుల ఎంపికలు, సైన్స్ మేళా 2024ను ఈ నెల 25వ తేదీన స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి తెలిపారు. 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు అర్హులని, జానపద నృత్యం సోలో, గ్రూప్, జానపద గేయాలు సోలో, గ్రూప్, కవిత్వం, వ్యాసరచన పోటీలు, పెయింటింగ్, వక్తృత్వ పోటీలు, సైన్స్ మేళా, హస్తకళలు, వస్త్రాలు, వ్యవసాయ ఉత్పత్తులు తదితర అంశాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన కళాకారులను, సైన్స్ మేళాలో సెలెక్ట్ అయిన వారిని రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు పంపిస్తామని అన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 23వ తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 9505423226 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## అంతర్జాతీయ వెదురు దినోత్సవంలో పాల్గొన్న సాబీర్‌పాషా

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*

మేదరబస్తీ 21వ వార్డు మేదరసంఘం కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆధ్వర్యంలో అంతర్జాతీయ వెదురు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సాబీర్‌పాషా మాట్లాడుతూ.. 21వ వార్డు మేదరసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వెదురు దినోత్సవ వేడుకల్లో రకరకాల వెదురుతో తయారు చేసిన వస్తువులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఒక వెదురుతో ఇన్ని రకాల వస్తువులను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్నిస్తుందని, అలాగే పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న ప్లాస్టిక్‌తో తయారు చేసిన వాటి నుంచి వీలైనంత తొందరగా మనం బయటపడాలని, వెదురుతో తయారు చేసిన బుట్టలను, చేతి సంచులను వస్తువులను మనం వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేదరసంఘం జిల్లా అధ్యక్షుడు పోతు పురుషోత్తం, శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పోలోజు సత్యనారాయణ చారి, యూసుబ్, కొడలరావు, పందిల్ల రాజయ్య, పిట్టల వెంకటయ్య, కనకయ్య, లక్ష్మీ, వలిపిరెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా తీసుకోవాలి





*కొత్తగూడెం, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*

క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలని, సింగరేణి ఉద్యోగుల కంపెనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు సమావేశంలో జీఎం పర్సనల్ సెక్యూరిటీ కే.శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 2 రోజులుగా జరుగుతున్న కంపెనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను, టీమ్ మేనేజర్లను నందించారు. సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది క్రీడలను డిపార్ట్‌మెంట్, ఏరియా, కంపెనీ స్థాయిగా నిర్వహించిన అనంతరం కోలిండియా స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేస్తుందని, ఎటువంటి ఖర్చుకు వెనుకాడకుండా సీఎండీ బలరాం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించారని, క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో




సమానంగా స్వీకరించాలని, ఓటమి చెందిన టీములు మరింత పట్టుదలతో కృషి చేసి రాబోయే టర్నమెంట్లో విజేతలుగా నిలవాలని కోరారు. డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, ఏఐటీయూసీ నుంచి రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ నుంచి పీతాంబరం, సీఎంవోఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, సీనియర్ పీవో శ్రీనివాసరావు, పాస్‌నెట్, ఏపీ రమేష్, 11 ఏరియాల నుంచి వచ్చిన స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వెన్నెల నగర్ ప్రభుత్వ స్థల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*



వెన్నెలనగర్ ప్రభుత్వ స్థల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించమని ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గానికి అధికారులకు స్థానిక ఎమ్మెల్యేని సమస్యలు పరిష్కరించమని ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గానికి అధికారులకు స్థానిక ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించమని ఇప్పటికే వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. కానీ ఇప్పటి వరకు అక్కడ సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆ ప్రాంతానికి వాటర్ ట్యాంకు మంజూరు చేసినప్పటికీ అది పూర్తవ్వాలంటే సుమారు ఒక ఏడాది ఏడాదిన్నర అవుతుందని, దాని వల్ల ప్రస్తుతం ఇండ్లు నిర్మించుకోవాలనుకునే వారికి నీళ్లు అందుబాటులో లేవని ఆయన అన్నారు. అంతేకాకుండా కొన్ని స్థలాల్లో విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని, అందరికీ ప్రభుత్వం నిరుపేదలని స్థలం ఇచ్చిందని, ఆ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం ఒకే విడతలో ఐదు లక్షలు మంజూరు చేసేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించాలని కోరారు.

## రామ్‌లక్ష్మణ్ మృతికి కోనేరు సతాపం





*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడివాడ రామ్‌లక్ష్మణ్ అకాల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కిష్టారం ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*రుద్రంపూర్, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*



సత్తుపల్లి కిష్టారం ఓసీ ఉద్యోగుల పలు సమస్యలపై ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావును కలిసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్, కిష్టారం ఓసీలో సరైన మాన్‌పవర్ లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వివిధ డిపార్ట్‌మెంట్‌లలో మ్యాన్‌పవర్‌ను సర్దుబాటు చేయాలని కోరారు. ఓసీలో కంపెనీ మిషనరీని కొనుగోలు చేయాలని కోరారు. సర్వేస్ క్రషర్ హాల్ రోడ్డును మరమ్మతులు చేపించాలని కోరారు. ఉద్యోగుల సౌకర్యార్థం క్యాంటీన్, రెస్ట్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, రామారావు, నాగేశ్వరరావు, మురళి, రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మరింత చేరువై సాంకేతిక పరంగా మరిన్ని సేవలు

**- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*

వినియోగదారులకు మరింత చేరువై సాంకేతిక పరంగా మరిన్ని




అంశాలు జోడించి టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను రూపొందించడం జరిగిందని, వినియోగదారుల సౌకర్యార్థం 19 ఫీచర్లతో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ఉందని కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ అన్నారు. రిపోర్టు ఆన్ ఇన్సిడెంట్ ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగినా ఇందులో జీపీఎస్ లోకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమేరా నుంచి ఆ సంఘటనను ఫోటో తీసి పంపవచ్చని, తద్వారా రిపోర్టు నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుందని, వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారన్నారు. వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపర్చవచ్చని, వారి మీటర్ నంబర్, సమస్యాత్మలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, విద్యుత్‌కు సంబంధించిన ప్రతీ అంశంపై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఢిల్లీకి గులాంగిరి చేయడం కోసమే రాజీవ్ విగ్రహ ఏర్పాటు



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమరవీరుల జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడం తెలంగాణ తల్లిని అవమానించడమే అని బీఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సూచనలతో రేవంత్ ప్రభుత్వం తీరుకు నిరసనగా బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతాన్ని తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి చిల్లర వేషాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజం ఇలాంటి చర్యలను హర్షించదన్నారు. రాబోయే రోజుల్లో అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఖచ్చితంగా ప్రతిష్ఠించి తీరుతామన్నారు. మాజీ ప్రధానిగా రాజీవ్‌ను గౌరవిస్తామని కానీ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్వర్‌పాషా, శేషాద్రి వినోద్, ఇక్బాల్, మునీర్, భద్రు, లావుడ్యా రాంకోటి, తరాల దాము, శ్రీనివాస్, రసూల్, చిర్రా వెంకన్న, ఎర్రబడు శ్రీను, పొదిలి వెంకటాచలం, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్క్ పార్లర్‌ను సందర్శించిన కలెక్టర్

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త:*



మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో కృష్ణవేణి గ్రామ సంఘం అంజన స్వయం సహాయక సంఘం తరఫున సభ్యురాలు జయలక్ష్మీ నిర్వహిస్తున్న మిల్క్ పార్లర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సందర్శించారు. వారి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి లాభాల్లో నడుస్తుందని, పెట్టుబడి మొత్తం రూ.6 లక్షలకు గాను బ్యాంకు రూ.4 లక్షలు, సీఐఎఫ్ లోన్ రూ.2 లక్షలు తీసుకొని మిల్క్ పార్లర్ గత రెండు నెలల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు. సీజన్‌లో ప్రతీ రోజు రూ.15 వేలు వ్యాపారం, సీజన్ కానీ సమయంలో ప్రతీ రోజు రూ.5 వేలు వ్యాపారం చేస్తున్నామని, ఇది లాభసాటిగా ఉందని కలెక్టర్‌కు వారు వివరించారు. ఇందుకు కలెక్టర్ ప్యాకింగ్‌తో పాటు బ్రాండింగ్ కూడా ఉత్పత్తులు ఉంచినట్లైతే అధిక లాభాలు పొందవచ్చని తెలియజేసి జయలక్ష్మీ, సభ్యురాలిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, ఏపీడీ రంగారావు, డీపీఎంలు సునందర్, నాగజ్యోతి, ఏపీఎంలు రాజు, వెంకయ్య, సీసీఎస్ ప్రభావతి, భాస్కర్, రామతిరుపతి, వీవోఏలు పాల్గొన్నారు.

## భారీ మొత్తంలో గణపతి లడ్డుకు వేలంపాట

*ఖానాపురం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఖానాపురం మండల కేంద్రంలోని టేకులతండాలో జరిగిన గణపతి లడ్డు వేలం పాటలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి బోడ కలమ్మ-రూప్సింగ్ నాయక్‌లు రూ.1,01,016 రూపాయలకు గణపతి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు వేలం పాట విజేతలు మాట్లాడుతూ బొజ్జ గణపయ్య కరుణ కటాక్షంతోనే ఈ లడ్డును సొంతం చేసుకోవడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థికి న్యాయం చేయాలని డిమాండ్



*ములకలపల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని పూసుగూడెం గ్రామం ప్రధాన రహదారి వద్ద బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోను కారు ఢీ కొని విద్యార్థి మరణించిన నేపథ్యంలో విద్యార్థికి న్యాయం చేయాలని, గాయపడిన పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. దీంతో ప్రధాన రహదారి కావడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. పోలీస్‌లు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థులతో మాట్లాడి ఆందోళన విరమింపచేయించారు.

## టీచర్‌పై తప్పుడు కేసు నమోదు చేయిరించిన యూత్ పిల్లలు

*ములకలపల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):*
మండలంలోని గట్టుగూడెం పాఠశాలలో పనిచేస్తున్న టీచర్‌పై మా పిల్లలను బలవంతంగా బెదిరించి తప్పుడు సాక్షాలతో తప్పుడు కేసు నమోదు చేయించిన యూత్ పిల్లలపై చర్య తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 17వ తేదీన కొంత మంది యువకులు పాఠశాల ఆవరణలోకి చొరబడి మా పిల్లలచే బెదిరించి టీచర్ మీద అక్కడ ఇక్కడ చెయివేసి అసభ్యంగా ప్రవర్తించాడని చెప్పమని తల్లిదండ్రులు మేము ఎవరూ లేని సమయంలో పాఠశాలకు సంబంధం లేని కొందరు యువకులు టీచర్‌పై అనవసరంగా దాడి చేసి తప్పుడు సమాచారంత ఫోక్సో కేసు నమోదు చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## విజయవంతంగా నిమజ్జనం పూర్తి -రంగాకిరణ్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 18 - (ప్రభాతవార్త):*



గణపతి నవరాత్రులు విజయవంతంగా పూర్తి చేసుకొని నిమజ్జన మహోత్సవ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతోనే విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఏర్పాట్లు చేస్తున్నాం. ఖర్చులకు వెనుకాడకుండా భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. పోలీసుల సహాయ సహకారాలు మర్చిపోలేనివని, అందరి సహకారంతో చాలా సంవత్సరంలో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ రెహమాన్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, చుంచుపల్లి సీఐ, త్రీ టౌన్ సీఐ, ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు ఇలా అందరూ తమవంతు సహాయ సహకారాలు అందించారు. గణేష్ ఉత్సవ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, కాక ముందు నుంచే ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతూ ఉన్నాను, ఇది నాకు అదృష్టంగా భావిస్తున్నాను. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## రాహుల్‌పై వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నిరసనలు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 18 - (ప్రభాతవార్త):*
కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ చేసిన వ్యాఖ్యలపై ఎన్ఎస్‌యూఐ జిల్లా



అధ్యక్షుడు అజ్మీరా సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు భగ్గుమన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఆందోళన చేపట్టారు. బీజేపీ నేతలు రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, సరైన పద్ధతి కాదని తర్వేందర్‌సింగ్ మార్వా, రవనీత్ బిట్టుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ



*జూలూరుపాడు, సెప్టెంబర్ 18 - (ప్రభాతవార్త):*
ఖమ్మం జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థినులకు ఉచితంగా సైకిల్ పంపిణీ చేశారు. జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైకిళ్లను డోనర్ రవి దేవి శెట్టి అందించారు. పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు సైకిల్ అందజేసేందుకు కృషి చేసిన ఉపాధ్యాయురాలు శాంతకుమారిని సహా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, లలిత, రామనాథం, జీవీఆర్ ప్రసాద్, పటేల్ సార్, సునీత, శకుంతల, ఉమామహేశ్వరి, ప్రతాప్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## గుడివాడ అంతిమయాత్రలో కాంగ్రెస్ నాయకులు



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 18 - (ప్రభాతవార్త):*
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పట్టణ అధ్యక్షుడు గుడివాడ రామలక్ష్మణులు అంతిమయాత్ర బుధవారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు తూము చౌదరి, పూనం శ్రీనివాస్, మైనార్టీ కార్యదర్శి గౌస్ భాయ్, ఆయూబ్ ఖాన్, అప్సర్‌ఖాన్, సూరిబాబు, అంతడుపుల కృష్ణలు పాల్గొని నివాళులర్పించారు.

## బీజేపీ నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం



*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 18 - (ప్రభాతవార్త):*
పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లోని రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ, శివసేన షిండే వర్గం పార్లమెంట్ సభ్యులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన, బీజేపీ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ, జలీల్, బద్ది కిషోర్, భువన సుందర్‌రెడ్డి, సాదం రామకృష్ణ, కట్టా సోమయ్య, చింతా నాగరాజు, బీఎన్ చారీ, దస్తగిరి, దేవీలాల్, అబ్దుల్లా, రాము నాయక్, గౌస్, చాంద్, సాంబయ్య, ఒలపల్లి రాంబాబు, వీరమల్ల గణేష్, సుమన్, హుస్సేన్ నాయక్, లింగ్యానాయక్, భార్గవ్, ఇజ్జగాని రవిలు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## గణేష్ మంటపాల్లో అన్నదానం





*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 18 - (ప్రభాతవార్త):*
గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా పాల్వంచలోని అన్ని గణేష్ మంటపాల వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఈ అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి. పట్టణంలోని మార్కెట్‌లో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 4 వేల మందికి పైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి నవరాత్రులు విజయవంతంగా పూర్తి చేసుకొని అన్నదానం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, గూడెపు రాజు, బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సతీష్, రిత్విక్, టి.శ్రీనివాస్, పెండ్యాల రోజాలక్ష్మీ, కొప్పరపు వీరబాబులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





*చంద్రుగొండ, సెప్టెంబర్ 18 - (ప్రభాతవార్త):*
మండల కేంద్రమైన చంద్రుగొండలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభించారు. క్రీడాపోటీలను మండల ప్రత్యేక అధికారి సంజీవరావు ప్రారంభించారు. మండలంలోని 12 పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. వాలీబాల్ అండర్ 14లో రన్నర్‌గా సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు, విన్నర్స్‌గా మద్దుకూరు హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. వాలీబాల్ అండర్ 17లో రన్నర్స్‌గా చంద్రుగొండ ఉన్నత పాఠశాల, విన్నర్‌సగా మద్దుకూరు హైస్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఖోఖోలో అండర్ 14లో విన్నర్‌సగా మద్దుకూరు పాఠశాల విద్యార్థులు, రన్నర్స్‌గా తిప్పనపల్లి యూపీఎస్ విద్యార్థులు, ఖోఖో అండర్ 17లో విన్నర్స్‌గా చంద్రుగొండ హైసూనకల్ విద్యార్థులు, రన్నర్స్‌గా మద్దుకూరు హైస్కూల్ విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎంఈవో సత్యనారాయణ, మండల స్థాయి క్రీడాపోటీల కన్వీనర్ మధు, సెక్రటరీ సృజన, పీడీలు లక్ష్మణ్, నరేష్, పీఈటీలు అనీత, రజిని, అఫ్రిన్, కృష్ణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే జారె

*ములకలపల్లి, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):*



మండలంలోని మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు అండగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిలిచారు. మండలంలో సీతారాంపురం వద్ద స్కూల్ వద్ద పిల్లల ఆటోని ఢీ కొనడంతో తీవ్రగాయాలైన క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే చొరవ తీసుకున్న జారె వారిని హైదరాబాద్ ఉస్మానియా వైద్యశాలకు తరలించి ఆటో డ్రైవర్ అటికేటి ప్రవీణ్ కుమార్, విద్యార్థిని అక్షితలను దగ్గరుండి జాయిన్‌చేసి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం చేయిస్తూ కుటుంబీకులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.

# గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

## భోజన విరామ సమయంలో ప్లేకార్డులో ఉపాధ్యాయుల నిరసన

*బోనకల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

సోషల్ వెల్ఫేర్, బిసి గురుకుల పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిఎస్‌యుటిఎఫ్ అన్ని గురుకుల జెఏసీల సంయుక్త ఆధ్వర్యంలో దశల వారీ పోరాటంలో భాగంగా బుధవారం నిరసన తెలిపారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, బిసి వెల్ఫేర్ పాఠశాల ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో డిమాండ్లతో కూడిన ప్లేకార్డ్సు చేబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా గురుకుల సమయ పాలన మార్చాలని, ఇపుడున్న రేట్లకనుగుణంగా విద్యార్థుల మెస్‌ఛార్జీలు పెంచాలని, పక్కా బిల్డింగులను నిర్మించాలని, ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలని, బిసి గురుకులంలో డిప్యూటీ వార్డెన్‌ను నియమించాలని, రాత్రి వేళల్లో కేర్ టేకర్స్ను నియమించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గురుకుల జేఏసి ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీల్లో కలెక్టర్లకు, ఎమ్మెల్యేలకు మెమోరాండం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కరించని యెడల



ఈనెల 28న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు, మండల నాయకులు పి.గోపాలరావు, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సివి.పద్మావతి, ఎండి.షీలా బేగం, ఎస్‌కె.పర్జానా డి.శ్రీదేవి, డి.మాధురి, బిందు మహాలక్ష్మి, నాగమణి, స్వరూప, సత్యవతి, వాణి, రాజ్యలక్ష్మి, బిసి వెల్ఫేర్ ఉపాధ్యాయులు పరమేశ్వర్, భద్రు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్న బిజెపి ప్రభుత్వం

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

*బోనకల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

దేశ సంపదను కొల్లగొట్టి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓడిపోతే కేంద్రంలో బిజెపి ప్రభుత్వంలో సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల శాఖ మహాసభలు సిపిఎం ముష్టికుంట్ల కార్యాలయంలో బుధవారం ఉత్సాహపూరితంగా జరిగాయి. మహాసభల ప్రారంభం సూచికగా ముష్టికుంట్ల మాజీ సర్పంచ్ కొంగర వెంకట నారాయణ పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు దొప్ప కొరివి వీరభద్రం అధ్యక్షతన మహాసభలు జరిగాయి. ఈ మహాసభల సందర్భంగా సిపిఎం



జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, పుచ్చలపల్లి సుందరయ్య, సిపిఎం అమర వీరుల స్థూపాలకు నున్నా, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, కొంగర వెంకట నారాయణ తదిరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ బిజెపి మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా లౌకిక పార్టీలను ఏకచేయడంలో ఏచూరి కృషి మరువలేనిదన్నారు. ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీవ్ర నష్టమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎం మొదటి శాఖ కార్యదర్శిగా పిల్లల మర్రి నాగేశ్వరరావు, రెండో శాఖ కార్యదరిశగా బొడ్డుపల్లి భద్రాచలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఎంసీనియర్ నాయకులు జెట్టి బాలసౌరి, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, బంధం వెంకట రాజయ్య, పిల్లలమర్రి వెంకట అప్పారావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే సాయుధ తెలంగాణా పోరాట వారసులు

*మధిర సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :*

తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ బావుటాలు కమ్యూనిస్టులే అని సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపులో భాగంగా మడుపల్లిలోని ఊట్ల సాంబయ్య, యలమద్ది వెంకయ్య స్థూపాల వద్ద తొండల గోపారం గ్రామం లోని నల్లమల గిరిప్రసాద్ స్థూపం వద్ద పార్టీ పతకాలను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెజవాడ రవి మాట్లాడుతూ నాటి నిజాం నవాబు నిరంకుశ పాలనలో జాగిర్‌దార్లు, జామిందార్లు, దేశముఖ్‌ల దగ్గర వెట్టిచాకిరీ చేస్తున్న మట్టి మనుషులను బందూకులు పట్టించి మూడువేల గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు



పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. సాయుధ తెలంగాణా పోరాటంలో వరంగల్ జిల్లాలోని మధిర తాలూకాకు ప్రత్యేకత ఉందని ఈ ప్రాంతంలో నాటి పోరాటానికి నాయకత్వం వహించిన నల్లమల గిరిప్రసాద్, వాసిరెడ్డి వెంకటపతి, ఊట్ల సాంబయ్య, ఎలమద్ది వెంకయ్య ఇంకా అనేకమంది బందూకులు పట్టి రజాకార్లను తరిమికొట్టిన చరిత్రను నేటి తరానికి తెలియచేయాలని, చరిత్రని వక్రీకరిస్తూ నేటిపాలకులు రకరకాల పేర్లతో నాటి అమరవీరుల త్యాగలను కించపరిచేలాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సాయుధ తెలంగాణా పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని తెలుపుతూ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవ, సిపిఐ మధిర మండల కార్యదర్శి ఐట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, సిపిఐ మధిర మండల కార్యవర్గ సభ్యులు పంగా శేషగిరి, చెరుకూరి వెంకటేశ్వరరావు, అన్నవరపు సత్యనారాయణ, సిరివేరు శ్రీను, చెన్నూరు రామారావు, జల్లా బ్రహ్మం, రంగు నాగకృష్ణ, వెన్నవల్లి అప్పారావు, బుల్లిరావు, చింతపట్ల కృష్ణ, గోపి, ఎలమద్ది రాము పాల్గొన్నారు.

# తొలితరం గ్రామీణ వైద్యుడు మహమ్మద్ సాహెబ్ కన్నుమూత

*మధిర సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నిదానపురం గ్రామానికి చెందిన తొలి తరం గ్రామీణ వైద్యులు షేక్ మహమ్మద్ సాహెబ్ (90) బుధవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్యంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గత కొంతకాలంగా పాల్వంచ పట్టణంలోని తన కుమారుడి వద్ద ఉండి విశ్రాంతితో చికిత్స పొందుతున్నారు. వారి పార్థివ దేహాన్ని స్వగ్రామమైన నిదానపురం తరలించి, బంధుమిత్రులు, కుటుంబసభ్యుల నడుమ అంత్యక్రియలను నిర్వహించారు. మృతుడు మహమ్మద్ సాహెబ్‌కు భార్య అబ్జల్ బీ, హనీఫ్ అనే కుమారుడు, సలిమూన్, ఫాతిమూన్, మహమ్మద్ బీ అనే ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభిమానిగా సానుభూతిపరులుగా ఉన్న మహమ్మద్ సాహెబ్‌కు మాజీమంత్రి దివంగత శీలం సిద్దారెడ్డి, దివంగత సీఎం జలగం వెంగళరావు, మాజీమంత్రి జలగం ప్రసాద్‌లతో మంచి అనుబంధం ఉండేద. ఈయన మృతి చెందిన



వార్త తెలుసు కున్న సహచర గ్రా మీణ వైద్యులు, కాం గ్రెస్ నాయకులు వారి పార్థివ దే హాన్ని సంద ర్శించి, నివాళు లర్పించి, సం తాపం వ్యక్తం చేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# రుణమాఫీ సర్వేని పరిశీలించిన వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు



*బోనకల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల్లో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డిచే నిర్వహించబడింది. రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాల్లో నిర్వహించే సదస్సుల్లో ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్‌జిరాక్స్‌లు, లోన్ అకౌంటు జిరాక్స్‌లు, పట్టాదారు పాస్ బుక్‌లు జిరాక్స్‌లు వంటి వివరాలతో వ్యవసాయ అధికారి, వనయవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలని తెలిపారు. అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు షేక్ హుస్సేన్ సాహెబ్, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, రైతులు పాల్గొన్నారు.

# ఆళ్లపాడులో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



*బోనకల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని ఆళ్లపాడు హైస్కూల్‌లో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఆళ్లపాడు గ్రామానికి చెందిన బుంగ బాలరాజు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.10వేలతో మేడి ఆదాం వారి కుటుంబ సభ్యులు రూ. 5వేలతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు గ్రామ సెక్రటరీ శ్రీనివాసరావు, ఆళ్లపాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, బోనకల్ మండల బిసి సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పారా వెంకట మోహన్ రావు, తోటకూరి వెంకటేశ్వరరావు, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య, షేక్ నాగుల్ మీరా, వేల్పుల రమేష్, బుంగ లక్ష్మయ్య, మరీదు వెంకన్న, హైస్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి

*బోనకల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు గుడిదే నాగేశ్వరరావు పాడిగేదె విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. బ్రాహ్మణపల్లి బస్టాండ్ సమీపంలోని అరటి తోటలో ఏర్పాటు చేసిన ట్రాన్సుఫార్మర్‌కు ఎటువంటి రక్షణ లేకపోవడంతో సమీపంలో మేత మేస్తున్న పాడిగేదెకు ఒక్కసారిగా విద్యుత్ సరఫరా జరిగి పెద్దశబ్దం వచ్చింది. గేదె అక్కడిక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.90 వేలు ఉంటుందని కుటుంబీకులు తెలిపారు. నిత్యం పదుల సంఖ్యలో కూలీలు ట్రాన్సుఫార్మర్ వైపుగా రాకపోకలు చేస్తుంటారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖాధికారులు రక్షణ వలయం ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని గ్రామస్తులు కోరారు.

# బఫర్‌జోన్ ఆక్రమణల కూల్చివేతకు
# నోటీస్ అవసరం లేదు

**రాజ్యాంగ అధికరణల్లో ఇది స్పష్టంగా ఉన్నది**

**సుప్రీంకోర్టు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది**

**తెలంగాణా హైకోర్టు తాజా సంచలన తీర్పు**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ప్రస్తుతం రాష్ట్రమంతా చెరువులు-కుంటలు వాటి ఆక్రమణలు,కూల్చివేతల అంశం చుట్టూనే తిరుగుతున్నది. ఈ పరిస్థితుల్లో మన తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమైకూర్చుంది. బఫర్‌జోన్‌లోని నిర్మాణాల కూల్చివేతలపై సంబంధిత ప్రభుత్వాధికారులు ఆక్రమణదారులెవరికీ ముందస్తు నోటీస్‌లు ఇవ్వనవసరం లేదని గౌరవ జస్టిస్ టి.వినోద్‌కుమార్ బెంచ్ తేల్చి చెప్పడం గమనార్హం. ఉమేష్‌వర్మ-రమేష్ అనువారు దాఖలు చేసిన రిట్‌లో ఈ తీర్పు వెలువడింది. హైద్రాబాద్ మున్సిపల్ డెవలెప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండిఎ) పరిధిలోని అమీన్‌పూర్ లేక్ బఫర్‌జోన్ నిర్మాణాలు చెల్లవని, 1970 నాటి డాక్యుమెంట్ల ప్రకారం ఈ సరస్సు విస్తీర్ణం 400 ఎకరాలున్నట్లు సూచిస్తుండగా, పిటిషనర్లు సమర్పించిన 2007 డాక్యుమెంట్లు వాస్తవాలను ప్రతిబింబించేలా లేవని బెంచ్ అభిప్రాయపడింది. కొత్తచెర్వు-పెదచెర్వులు రెండూ ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయంటూ "ఒల్గాటెల్లీస్ అండ్ అదర్స్ వర్సెస్ బోంబే మున్సిపల్ కార్పొరేషన్ కేసులో (1985 జూలై 10)" ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తుది తీర్పుని ప్రస్తుత జడ్జిమెంట్‌లో ఉదహరించారు. వాటర్‌బాడీస్ ని ఆక్రమించుకుని లబ్ధిపొందాలనుకోవడం "వృధా ప్రయాస" అంటూ తీర్పు చివర్లో స్వయంగా నాయమూర్తే వ్యాఖ్యానించడం ఆసక్తికరం.

**ఒల్గా టెల్లీస్ కేసు వివరాలు**

ఒల్గాటెల్లీస్ వర్సెస్ బోంబే మున్సిపల్ కార్పొరేషన్ కేసు అదో బెంచ్‌మార్క్ జడ్జిమెంట్‌గా పరిగణిస్తారు. నగరంలోని పేవ్‌మెంట్లు, మురికివాడల ఆక్రమణలపై ఆ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆరోజుల్లో పెద్ద యుద్ధమే చేసినట్లు 1985 నాటి ఈ కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే తెలుస్తున్నది. కాగా అప్పీళ్ళ అనంతరం చివరికి సుప్రీంకోర్టులో ముగింపు లభించింది. ఆర్టికల్ 19(1)ఇ) ప్రకారం రాజ్యాంగం ఇచ్చిన నివాస స్వేచ్ఛ., పబ్లిక్‌ప్లేసెస్ ఎంక్రోచ్‌మెంట్ కి వర్తించదని ఎస్టోపెలా అనేది పౌరుల ప్రాథమిక సూత్రాల అమలుకి విరుద్ధమని చాలా స్పష్టంగా సు ప్రీం ధర్మాసనం పేర్కొన్నది. దీన్నే తెలంగాణా హైకోర్టు తాజా తీర్పులో ఉటంకించింది.

# రామయ్య సేవలో ఎంపీ బలరాం నాయక్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం మాజీ కేంద్రమంత్రి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# భద్రాద్రి దేవస్థానం అధికారుల ఆరోపణలను ఖండిస్తున్నాం



**-భద్రాద్రి రాముల వారిని చూపించి ఎటువంటి వసూళ్ళు చేయలేదు**

**-మూలవరుల ఫోటోలపై పేటెంట్ హక్కులు తీసుకోండి**

**-భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్‌ఏ ఆలయ అర్చకుడు పద్మనాభచార్యులు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో భారీగా విరాళాలు సేకరించి యూఎస్‌ఏలో ఆలయాన్ని నిర్మిస్తున్నారని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అధికారులు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ ఆలయ ప్రధాన అర్చకుడు పద్మనాభచార్యులు పేర్కొన్నారు. బుధవారం శ్రీవాసవి కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవస్థాన అధికారులు మాపై చేస్తున్న ఆరోపణలు నిజం కాదని అన్నారు. దేశ వ్యాప్తంగా చాలా మంది భద్రాద్రి పేరుతో అనేక దుకాణాలు, ఆలయాలు, అనేక సంస్థలు ఇప్పటికే నిర్మించి ఉన్నారని, అలాగే మేము కూడా మంచి ఉద్దేశ్యంతోనే ఈ పేరు పెట్టి ఆలయం నిర్మిస్తున్నామని వెల్లడించారు. మేము ఆలయం నిర్మిస్తున్న నాటి నుంచి భద్రాద్రి ఆలయ అధికారుల అనుమతితో పూజలన్ని ఇక్కడే చేసి విగ్రహాలను తీసుకుని వెళ్ళి అమెరికాలోని అట్లాంటాలో ఆలయంలో ప్రతిష్టించామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి ఏమి అభ్యంతరం చెప్పని ఆలయ అధికారులు ఇప్పుడు మా ఆలయం పేరును వాడి యూఎస్‌ఏలో విరాళాలు సేకరిస్తున్నారని ఆరోపించడం సరికాదని అన్నారు. ఇప్పటికి కూడా ఆలయ అధికారులు భద్రాద్రి పేరు మీద కానీ, మూలవరుల ఫోటోలపై గాని పేటెంట్ హక్కులు తీసుకోలేదని గుర్తు చేశారు. మేమంతా న్యాయబద్ధంగానే ఆలయ నిర్మాణం కోసం కష్టపడి పని చేస్తున్నామని పేర్కొన్నారు.



# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**-దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



క్రీడలు స్నేహభావాన్ని దేహధారుడ్యాన్ని పెంపొదిస్తాయని దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య అన్నారు. మండలంలోని అన్ని యాజమన్యాలకు సంబంధించిన విద్యార్ధులకు ఆర్లగూడెం ఏహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలో ఆటల పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... విద్యార్ధులు క్రీడల్లో రాణించి జోనల్ మరియు జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికై తమ ప్రతిభను చాటాలని, క్రీడా స్పూర్తితో ఆటలు ఆడి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రన్నింగ్, తదితర పోటీలు మండల స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం సోమశేఖర్, ఎంఎన్‌వో రామారావు, పర్ణశాల ఇంచార్జ ఏ.జే.ప్రభాకర్, వివిధ పాఠశాలలకు చెందిన పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ... గురువారం బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. శుక్రవారం బాలురకు ఆటల పోటీలు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు.

# అడవులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



అడవులను సంరక్షించుకోవాలని అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లి గ్రామంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరకు జానకిరామ్ అధ్యక్షతన గోండ్వానా సంక్షేమ పరిషత్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. 2005వ సంవత్సరం అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005లోపు పోడు చేసుకుని సాగులో ఉన్న వారికి పట్టాలు అందించాలని భూమి లేని పేద ఆదివాసీలను గుర్తించి వారికి పోడు భూములు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలు అర్హులైన వారికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాలను గౌరవించాల్సిన బాద్యత అందరిపై ఉందని, అడవులను సంరక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, కే.శ్రీనివాసరావు, కిషోర్‌కుమార్, గోకుల్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమ్మయ్య సేవలు చిరస్మరణీయం





**టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సమ్మయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం**

**ఖమ్మం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

జర్నలిస్టు అబ్బుగోని సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని, జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు బాధ్యతగా పనిచేశారని, సమ్మయ్య చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనవని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. వార్త స్టాఫ్ రిపోర్టర్ అబ్బుగోని సమ్మయ్య (48) అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందారు. ఖమ్మం ముస్తఫానగర్‌లోని సమ్మయ్య ఇంటి వద్ద జరిగిన పెద్దకర్మ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు వార్త పాత్రికేయుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్త పత్రిక జర్నలిస్టులతో పాటు పట్టణానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-సిబ్బంది కొరత, అవసరాలు దశలవారీగా తీరుస్తాం**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్నారు. బుధవారం ఆయన ఏరియా ఆసుపత్రిని సందర్శించి వార్డుల్లో కలియ తిరిగారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఉన్న ఏరియా ఆసుపత్రికి మూడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున రోగులు వస్తుంటారని, వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులంటే దేవుళ్ళతో సమానం అని, రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించకుండా స్నేహపూర్వకంగా, మర్యాదగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బంది కొరత, తదితరులపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ అడగగా, ఇప్పటికే ఇద్దరు గైనకాలజిస్టులు, మత్తు డాక్టర్‌ను నియమించామని, మరికొంతమంది వైద్యులతో పాటు సిబ్బంది కొరత ఉన్నందున దశల వారీగా నియమిస్తామని చెప్పారు. వీటితో పాటు ఇతర అవసరాలు కూడా తన దృష్టిలో ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారించి త్వరలోనే వాటి ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు బూర్గంపహాడ్‌లోని కమ్యూనిస్టు హెల్త్ సెంటర్‌ను సందర్శించి హెల్త్ సెంటర్‌లో ఉన్న రోగులను పరీక్షించి అందిస్తున్న వైద్య సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వాతావరణం ప్రభావం వలన డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలుతున్నందున హెల్త్ సెంటర్‌లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, పనిచేస్తున్న సిబ్బంది 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని అన్నారు. ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన టాయిలెట్లను రోగుల కోసం వినియోగించుకోవాలని, హెల్త్ సెంటర్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట వైద్యశాఖ సమన్వయ అధికారి రవిబాబు, బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకుడు ముక్కేశ్వరరావు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం



**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

స్థానిక హార్వెస్ట్ పాఠశాలలో జరిగిన నమూనా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి క్రెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్యురాలు డా.యలమంచలి నాగమణి, అలాగే హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంటన పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డిలు పాల్గొన్నారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను స్కూల్ పీపుల్ లీడర్‌గా జి.సుభాష్‌చంద్ర, హోమ్ ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీగా ఎ.లక్ష్మీనక్షత్ర, ఏఎస్‌పిఎల్‌గా ఎ.విశ్వతేజ్‌చే నేడు ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులుగా ఎన్నుకోబడిన అభ్యర్థులచే కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. అసిస్టెంట్ హోమ్ సెక్రటరీగా బి.శశాంక్ యాదవ్, స్పోర్ట్స్ సెక్రటరీగా డి.వేదర్ష, అసిస్టెంట్ స్పోర్ట్స్ సెక్రటరీగా వి.రుత్విక్, కల్చరల్ సెక్రటరీగా ఎంవిఎల్ శ్రీనిధి, అసిస్టెంట్ కల్చరల్ సెక్రటరీగా బి.శ్రైత్యశ్రీ, లిటరరీ సెక్రటరీగా జి.సాకేత్‌కుమార్, అసిస్టెంట్ లిటరరీ సెక్రటరీగా కె.వణి శ్రీకర్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీగా పి.పూర్వీ, లింగ్వా ఫ్రాంకా సెక్రటరీగా వి.తేజస్విని, అసిస్టెంట్ లింగ్వా ఫ్రాంకా సెక్రటరీగా జె.ధరణి వర్మ, డిసిప్లేన్ సెక్రటరీగా సిహెచ్ మహిత, అసిస్టెంట్ డిసిప్లిన్ సెక్రటరీగాలు విష్ణుతేజ, ఆర్.లక్ష్మీ శర్వాణి, పి.సాయిభార్గవ్, కారుణేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, బి.సమన్వితలచే కూడా ప్రమాణం స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.వై.నాగమణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో విద్యార్థి నాయకులకు జరుగుతున్న ప్రమాణ స్వీకార మహోత్సవం మరింత ఉత్సాహాన్ని నింపేదిగా ఉందని, ఆసక్తి రేకెత్తించే విధంగా ఎన్నుకున్న ఈనాటి ఈ విద్యార్థి నాయకులే రేపటి నాయకులు కాబట్టి నాయకుడు అంటే ఎలా ఉండాలి నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాన్ని గెలుపొందిన అభ్యర్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు ప్రొఫెషనల్‌గానే కాక సేవారంగంలో కూడా పాల్గొని సమాజ అభ్యున్నతిలో పాలుపంచుకోవాలని కోరారు. కరస్పాండెంట్ పి.రవిమారుత్ విద్యార్థి నాయకులకు అభినందనలు తెలియజేస్తూ మన హక్కు పటన, బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే సామాజిక అంశాల పట్ల జాగరూకతతో ఉండాలని తెలియజేశారు. నియుక్తులైన వారికి ప్రిన్సిపల్ పార్వతిరెడ్డి అభినందనలు తెలియజేస్తూ, భావ వ్యక్తీకరణ, వ్యక్తిగత క్రమశిక్షణ, నిజాయతీ, సమయస్ఫూర్తి, ఇతరులతో కలుపుగోలుతనం గల వ్యక్తులు, నాయకులుగా ఉన్న సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, సోషల్ డిపార్ట్‌మెంట్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్ బుధవారం ఆర్లగూడెంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల పాఠశాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య వారికి అందుతున్న మెనూ, తదితర విషయాలను హెచ్.ఎం సోమశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న రికార్డులను పరిశీలించారు. అనంతరం వంట గది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యం కల్పించాలని ఆయన ఆదేశించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి పాఠశాల విద్యార్థుల ఆటల పోటీలను తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలతో పాటు విద్యలో కూడా రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ కల్లూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు విద్యార్థులకు దుస్తులు నోటు పుస్తకాలు పంపిణీ

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన వరద ముంపు విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ దుస్తులు పంపిణీ చేశారు. మున్నేరు వరద ముంపకు గురైన 72 మంది విద్యార్థులకు సొసైటీ దుస్తులను అందజేశారు. అదే విధంగా ప్రభుత్వం నుండి డీఈఓ కార్యాలయం సీఎంఓ రాజశేఖర్ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎం.జాకబ్, సంస్థ ప్రతినిధులు ఏ.పుల్లారావు, ఎం.సతీష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాంబాయి, ప్రధానోపాధ్యాయులు కె.నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రజాప్రభుత్వంలో ప్రజలకు మేలు జరగాలి

**- పగిడేరులో ప్రభుత్వశాఖల అధికారులతో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*

ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో అన్నిప్రభుత్వశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి కష్టంరాకుండా అధికారులు పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిపథకం అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకాలు ప్రజలకు అందేలా చూసుకునే బాధ్యత తనదేనంటూ హామీనిచ్చారు. మంచినీరు సరఫరా అయ్యేలా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చూసుకోవాలని,



సాగునీటి కోసం అవసరమైన అన్ని చర్యలు ఇరిగేషన్ అధికారులు తీసుకోవాలన్నారు. కరెంటు సమస్య లేకుండా విద్యుత్శాఖ అధికారులు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈ బి.రమేష్బాబు, ఎంఈవో వీరాస్వామి, సీడీపీవో జయలక్ష్మి, ఏఈ సక్రు, ఎంపీవో వెంకటేశ్వరరావు, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టువాగు పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*



మణుగూరు పట్టణంలోని కట్టువాగు పూడికతీత పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. యంత్రంతో ఎమ్మెల్యే పాయం మట్టిని తొలగించి పనులను ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు కట్టువాగు, మొట్లవాగు, కోడిపుంజులవాగులు పొంగి వరద ఇండ్లలోకి రావడంతో ప్రజలు నష్టపోయారని అన్నారు. నష్టపోయిన వరదబాధితులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ మూడు వాగుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టానని, వీటి అభివృద్ధికి కొత్తగా ప్రతిపాధనలు రూపొందించి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ బి.రమేష్బాబు, ఏఈ సక్రు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మండల కాంగ్రెస్పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*



మణుగూరు మండలం పగిడేరు శాంతినగర్ గ్రామానికి చెందిన 30కుటుంబాలవారు బుధవారం బీఆర్ఎస్పార్టీ నుంచి కాంగ్రెస్పార్టీలో చేరారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుసమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*

రైతు సమస్యలపై పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఎస్బీఐ మణుగూరు బ్రాంచి మేనేజర్తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలోని పగిడేరు గ్రామానికి చెందిన 30మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యే పాయంకు విన్నవించడంతో వెంటనే స్పందించి వ్యవసాయశాఖ అధికారులతో కలిసి బ్యాంకుకు వెళ్లి మేనేజర్తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమస్యను పరిష్కరించారు. ఒకటి, రెండు రోజుల్లో 30మంది రైతులకు రుణమాఫీ అయ్యేలా చూస్తామని బ్యాంకు మేనేజర్ హామీనిచ్చానట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*



సంక్షేమ విభాగంలో విధులు ఎంతో బాధ్యతాయుతమైనవని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్హాలు నందు పర్సనల్ డిపార్ట్మెంటు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హతగల ఉద్యోగుల ప్రమోషన్పాలసీ అమలుకు పాటించాల్సిన నియమనిబంధనలు తెలియజేస్తూ నిర్ణీత కాలవ్యవధిలో ఆర్డర్లు ఇవ్వాలని అన్నారు. అనంతరం భవిష్యత్ సౌలభ్యం కొరకు ఉద్యోగుల వ్యక్తిగత, ఫ్యామిలీ ఫోటోలను సాప్ నందు భద్రపరుచుట కొరకు సకాలంలో గనుల సంక్షేమ అధికారులకు అందజేయాల్సిందిగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ ఆఫీసర్లు, పీవోఏలు, డిపార్టుమెంట్ల మినిస్ట్రీయల్స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సిసిఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ కృష్ణగౌడ్ ఎఫ్డిఓ సయ్యద్ మక్సూద్, బుధవారం కరకగూడెం మండలం రాయన పేట, పోలకమ్మతోగు బీట్లో 12 హెక్టార్స్లో కొత్తగా ప్లాంటింగ్ చేసిన వేప, నేరేడు,ఎర్రమద్ది.మర్రి,ఉసిరి తధితర మొక్కల తోటను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు.అటవీ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఉపేందర్,సెక్షన్ అధికారి వెంకటమ్మ,చిరుమళ్ల,రాయనపేట.బీట్కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు 15రోజుల్లో లాభాలవాటా

**- మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ బ్రాంచి వైస్ప్రెసిడెంట్ కృష్ణంరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*

సింగరేణి ఉద్యోగులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి లాభాలవాటాను 15రోజుల్లో అందజేసే బాధ్యత ఐఎన్టీయూసీదని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ప్రెసిడెంట్ కృష్ణంరాజు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ ఐఎన్టీయూసీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వ సహకారంతో ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సింగరేణి సీఅండ్ఎండీని కలవడం జరిగిందన్నారు. త్వరలోనే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిసి లాభాలవాటాను ప్రకటిస్తామని సీఅండ్ఎండీ చెప్పినట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కల అండదండలతో 15రోజుల్లో ఉద్యోగులందరికీ లాభాలవాటా అందజేసే విధంగా ఐఎన్టీయూసీ యూనియన్ కృషిచేస్తుందని ఆయన తెలిపారు. బ్రాంచి సెక్రెటరీలు షాబుద్దీన్, సూరపాక రాములు, ట్రెజరర్ మిద్దెపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**ఎస్ఐ రాజ్కుమార్**

*పినపాక, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని రాణించాలని ఇ.బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్కుమార్ అన్నారు. మండల పరిధిలోని జానంపేటలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన బుధవారం సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో సైతం ఉత్సాహంగా రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పేరం వెంకటేశ్వర్లు, అత్తె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.938 కే విద్యుత్ మీటర్

**ఏఈ కావ్య**

*పినపాక, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



విద్యుత్ సౌకర్యం లేని వినియోగదారులు రూ.938 విద్యుత్ మీటరు కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలిపారు. ఏఈ ఆదేశాల మేరకు మండలంలోని తొక్కడం గ్రామ పంచాయతీ పరిధిలో సీనియర్ లైన్ఇన్స్పెక్టర్ రామకృష్ణ, జెఎల్ఎం విష్ణుమూర్తి, జానంపేట పరిధిలో లైన్ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఆశోక్ నూతన విద్యుత్ మీటర్లకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పంచాయతీ పరిధిలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నట్టుగా ఏఈ కావ్య తెలిపారు. రూ.938 విద్యుత్ శాఖ సిబ్బందికి చెల్లించిన వెంటనే రసీదులు పొందాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఇంటిపన్ను, రసీదు, పంచాయతీ కార్యదర్శి ఎన్ఓసి, రేషన్కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్టు సైజ్ ఫొటో విద్యుత్ సిబ్బందికి అందజేయాలని కోరారు. సెప్టెంబర్ చివరి వరకు దరఖాస్తు చేసుకున్న వారికి రెండు రోజుల్లో విద్యుత్ మీటర్లు అందిస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ఇంజనీర్ వీరారెడ్డి, సిబ్బంది జావీద్, నాగరాజు, మురళీకృష్ణ, కామేశ్వరరావు, రవీంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష రాజకీయపార్టీలతో సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 18 :*

మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం అఖిలపక్ష రాజకీయపార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ.. ఓటరునమోదు ప్రక్రియలో భాగంగా హౌజ్టూహౌజ్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అన్నిపార్టీలకు సర్వేరిపోర్టును తెలియజేశారు. ఈ సమావేశంలో అన్నిపార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ

మహబూబాబాద్, సెప్టెంబర్18,(ప్రభాతవార్త): పచ్చదనం పరిశుభ్రతపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్ మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ దేశం గురించి కలలు కన్నారని ఇది స్వేచ్ఛగా మాత్రమే కాకుండా స్వచ్ఛమైన అభివృద్ధి చెందిందన్నారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా భారతమాతకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తూ నేను పరిశుభ్రతకు కట్టుబడి ఉంటానని, వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పనిచేస్తానని, నేను చెత్త బయట వేయను, నేను,



నా కుటుంబం పరిశుభ్రత కోసం కట్టుబడి ఉంటామని, ఈ ధృడ విశ్వాసంతో గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛ భారత మిషన్ సందేశాన్ని ప్రచారం చేస్తానని నేను ఈ రోజు తీసుకుంటున్న ఈ ప్రతిజ్ఞ స్వచ్ఛభారత్ మిషన్ సందేశాన్ని ప్రచారం చేస్తానని 100మందిని ప్రోత్సహిస్తానని వారు 100గంటలు పరిశుభ్రత కోసం కేటాయించేలా కృషిచేస్తానని, పరిశుభ్రత వైపు నేను వేసే ప్రతి అడుగు నా దేశాన్ని పరిశుభ్రంగా మార్చడంలో సహాయపడుతుందని నాకు నమ్మకం ఉందని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపాలిటి ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ బజార్ వద్ద చెత్త ఉండే ప్రాంతాన్ని క్లీన్ చేసి బ్లీచింగ్ వేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, ఏఈ కుమార్, శానిటరి ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, బిల్ కలెక్టర్ సింగు రమేష్, సుధాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలందించాలి

### -ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి



బయ్యారం, సెప్టెంబర్18,(ప్రభాతవార్త): సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న వేళ వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని డాక్టర్ సారంగం, డిపిహెచ్ఎన్వో మంగమ్మలు అన్నారు. బుధవారం జిల్లాలోని బయ్యారం పిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానాపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యసేవలు అందించాలన్నారు. గర్భిణి స్త్రీల పట్ల ప్రత్యేక చోరవ చూపి వారు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అంతేగాకుండా ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరిని చిరునవ్వుతో పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని తగిన వైద్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బొజ్జ గణపయ్య శోభాయాత్ర

మరిపెడ, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):



మున్సిపాలిటికేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం బొజ్జగణపయ్య శోభాయాత్రను అంగరంగ వైభంగా నిర్వహించారు. కర్ణాటక మహిళా, పురుషుల తీన్మార్‌బాండ్, కేరళ తబలా వాయిద్య కళాబృందం, హైదరాబాద్ అమ్మవారి కళాబృందం, వేములవాడ రాజన్న డప్పు వాయిద్యాల కళాబృందం, మహిళ కోలాటాల బృందాలతో బాణాసంచా పేలుస్తూ యువకులు కేరింతలు కొడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సమీపంలోని మాకుల పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. విఘ్నములు తొలగించి పిల్లాపాపలతో, అష్టఐశ్వార్యాలతో ఆయురారోగ్యాలతో తులతూగుతూ ఉండాలని ఆ భగవంతున్ని భక్తులు వేడుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య నిత్య పూజలతో పాటు హోమాలు, అన్నదానాలు నిర్వహించారు. గణపతి బొప్పా మోరియా.. జై బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ నామస్మరణలతో గంగమ్మ ఒడిలోకి సాగనంపి పోయి రావయ్య గణపయ్య అంటూ ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో రంగురంగుల పూలతో అలంకరించి ప్రధాన వీదుల గుండా డప్పుచప్పుళ్ల మధ్య శోభాయాత్ర వైభవంగా నిర్వహించగా మహిళలు మంగళహారతులు పట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. విఘ్నేశ్వరుని పురాణంపై మున్సిపాలిటి పరిధిలోని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, సంస్కృతి సాంప్రదాయాలు, రామాయణం, భగవద్గీతలపై పట్టు కోసం మహాభారత గాధ నుండి విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. దీంతో మున్సిపాలిటి కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

## రైల్వే ప్లై ఓవర్ నిర్మాణంకై చర్యలు చేపట్టాలి

### -ప్రభుత్వ విప్‌ను కోరిన ప్రజలు

కురవి, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):



మహబూ బాబాద్ డివిజన్ పరిధిలోని తాట్యతండా– అనంతారం గ్రామాల మధ్య ఉన్న రైల్వే గేట్ 84 వద్ద రైల్వే అండర్‌బ్రిడ్జిస్థానంలో ప్లై ఓవర్ నిర్మించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమ స్యను పరిష్కరించాలని స్థానిక వ్యక్తి జాటోతు చక్రవర్తి కోరారు. బుధవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అండర్‌బ్రిడ్జి వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ట్రాన్స్ పోర్ట్‌కు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డుమీదనే 84వ రైల్వే గేటు మీదుగా ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఆయన కోరారు.

## జాగ్రత్తలతోనే మహిళలకు భద్రత

### -బేటి బచావో.. బేటి పడావోపై అవగాహన కార్యక్రమం

మరిపెడ, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):





మున్సిపాలిటి కేంద్రంలో బుధవారం మహాత్మ జ్యోతిబాపులే గురుకుల పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ అనిత అధ్యక్షతన బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ నలమాస అరుణ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ బాలల హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. నేటి సమాజంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. లింగవివక్షత చూపకుండా పురుషులతో సమానంగా స్త్రీలను సమానంగా చూడాలన్నారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని తెలిపారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, పోక్సో చట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత, హెల్ప్‌లైన్ నెంబర్లు 1098,181,100,1930 నెంబర్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సౌజన్య, సంధ్యారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజేందర్‌ను పరామర్శించిన సుధాకర్‌రెడ్డి

కురవి, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ మాతృమూర్తి భాగ్యమ్మ ఇటీవల మరణించగా బుధవారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజేందర్‌కుమార్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు, ధైద వీరన్న, కామెండ్ల ఆనందం, వీరభద్రం తదితరులు ఉన్నారు.

## నేడు మండల సమావేశం

కురవి, సెప్టెంబర్18,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 11.30గంటలకు మండలస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడివో వీరబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో మండలస్థాయి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై చర్చించి సలహాలు, సూచనలు, సవరణలపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## పిఆర్‌టియు నూతన కమిటీ ఎన్నిక



చిన్నగూడూరు, సెప్టెంబర్18,(ప్రభాతవార్త): మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం 2024-2026కు గాను పిఆర్‌టియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సతీష్‌రెడ్డిలు తెలిపారు. సంఘం మండల అధ్యక్షునిగా జి.సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ ఉపేందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్. అంజయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం.శ్రావణి, కార్యదర్శిగా వీరస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ ఎన్నికల అధికారులుగా లింగాల మహేష్‌గౌడ్, జి.కరుణాకర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గార్ల, సెప్టెంబర్18 (ప్రభాతవార్త):





ఇంటి పరిసరాలతో పాటు బయటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు వహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి రాజకుమారి సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు స్వచ్ఛభారత్ కార్యక్రమతో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఎస్సేరైటింగ్, క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొజెక్టు అధికారి అడపాల ప్రసాదరావు, అధ్యాపకులుచాంప్ల, సిహెచ్ సత్యనారాయణ, జోగ్యా, వేముల రవిందర్, గొడుగుసోమన్న, టి. నాగేశ్వరావు, రాంబాబు, యు.శ్రీనివాస్, సుజాత, స్రవంతి, సంధ్య, విద్యార్థులు, తదితరులున్నారు.

## సామూహిక అన్నప్రాసన కార్యక్రమం



*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
పట్టణంలోని వడ్డెరబజార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణామాసం కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి పోషకాహారంపై అవగాహన కల్పించారు. పిల్లలకు 6 నెలల వరకూ తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి, హెచ్‌వి దుర్గ, బేబి, ఎఎన్ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆశా కార్యకర్త పావని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తేవాలి అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్





*అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
పాఠశాలల నుండి మండల పోటీలకు హాజరైన విద్యార్థులు మండల స్థాయి, జోనల్ స్థాయి, జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయికి వెళ్ళాలని, మండలానికి మంచి గుర్తింపు తేవాలని స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల కమిటి ఆధ్వర్యంలో మూడు రోజుల క్రీడలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసోసియేట్ డీన్ జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి, మండల నోడల్ అధికారి కె ప్రసాదరావు జాతీయ మరియు క్రీడల పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఇఓ కీసరి లక్ష్మి మాట్లాడుతూ మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల నుండి అండర్ 14, అండర్ 17 బాలికలు, బాలుర విభాగంలో మొదటి రోజైన బుధవారం బాలికల విభాగంలో పోటీ నిర్వహిస్తున్నామని గురువారం బాలురకు పోటీలకు నిర్వహిస్తామని 20వ తేదీన బాలుర, బాలికల విభాగంలో ఫైనల్స్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా బుధవారం బహుమతులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షకీనాభేగం, ఎం వెంకటేశ్వర్లు, లక్ష్మినర్సు గౌడ్, పద్దం రాము, సున్నం నాగేశ్వరరావు, తాటి శ్రీనివాసరావుతో పాటు అన్ని పాఠశాలలకు చెందిన పిఇటిలు, పిడిలు తదితరులు పాల్గొన్నారు.

## యూడైస్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలి

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*
యూడైస్ ప్రక్రియను ఉపాధ్యాయులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ టి.విజయ్‌కుమార్ అన్నారు. చెన్నారావుపేట హైస్కూల్ యందు బుదవారం యూడైస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధాఓపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ పాల్గొని పాఠశాలల యొక్క పక్కా సమాచారంను యూడైస్ ఫార్మాట్ జాగ్రత్తగా నింపాలి. పాఠశాల యొక్క మౌళిక సదుపాయాల వివరాలు, విద్యార్థుల సంఖ్య తరగతి గదులు, ఉపాధ్యాయుల సంఖ్య టాయిలెట్స్, వంట గది స్టూడెంట్ ప్రొఫైల్, టీచర్స్ ప్రొఫైల్ తదితర వివరాలను నింపాలన్నారు. యూడైస్ ఫార్మెట్‌ను జాగ్రత్తగా నింపి త్వరగా కౌంటర్ సంతకంతో ఎంఆర్‌సి కార్యాలయంలో అందించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ వేణుగోపాలరావు, ఎంఈవో రత్నమాల, మండల నోడల్ ఆఫీసర్ సరళ, చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ప్రధానోపాధ్యాయులు జయ, సలీమ్, జ్యోతి, భద్రయ్య, రవీందర్‌రెడ్డి, కట్టస్వామి, అజాం, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, హామీదాబాను, ఉమాదేవి, విజేందర్, ఎంఆర్‌సి సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పోషణామాసం కార్యక్రమాలు



*దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో రాష్ట్రీయ పోషణామాసం కార్యక్రమాలు జరిపారు. మండలంలోని తాళ్ళమడ అంగన్‌వాడీ కేంద్రంలో మల్కారం సెక్టార్‌లో పలువురికి సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, ఎఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు కృష్ణ, అంగన్‌వాడీ టీచర్‌లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం



*దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
దమ్మపేటలోని బాలాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరపగా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపి తీర ్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఆటో యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
ఈనెల 22,23 తేదీల్లో కొత్తగూడెంలో జరుగు ఆటో యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కంచెర్ల జమలయ్య, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మహాసభల విజయవంతానికి కోరుతూ చేపట్టిన జీపుజాత పేటకు చేరుగా మహాసభల పోస్టర్‌లను స్థానిక ఆటోఅడ్డా వద్ద ప్రారంభించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉందని ఈనేపథ్యంలో జరిగే మహాసభల్లో పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీం, వేర్పుల మల్లిఖార్జున, రామకృష్ణ, రాము, పఠాన్, జలాల్, మున్నా, చిన్నారావు, నూకవరపు విజయ్‌కాంత్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రజ్ఞులు

*నర్సంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*
వ్యవసాయ క్షేత్రీయ ప్రదర్శనలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు బుదవారం డివిజన్‌లోని దుగ్గొండి, నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ పరిధిలోని పలు గ్రామాల్లో పలు రకాల పంటలను పరిశీలించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ నాగభూషణం, డాక్టర్ రాములు, డాక్టర్ ఓంప్రకాష్‌లు పత్తి, మిర్చి, వరి పంటలను పరిశీలించి తెగుళ్లను గుర్తించి నివారణ చర్యలుగా చేపట్టేందుకు సూచనలు ఇచ్చారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న తాటి

*దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,18,ప్రభాతవార్త ;*



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బాలజినంటర్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఒక్కరిలో నూతనోత్తేజాన్ని నింపిందని, ప్రతి పల్లెలోను,బస్తిలోను ఆధ్యాత్మకత సంతరించుకుందన్నారు.ఇది భావితరాలకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.అనంతరం పూజలు నిర్వహిచారు.కమిటి వారు తాటి వెంకటేశ్వర్లును శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కోటి,చిరంజీవి,బహుదూర్, వెంకట్,ప్రసాద్,పోసి,నాగు తదితరులు పాల్గొన్నారు,తదుపరి స్వామి వారి నిమజ్జన కార్యక్రమాన్ని మేళ తాళాలు,డిజె సౌండ్,పిల్లల ఆట,పాటలు,కోలాటలతో అత్యంత వైభవంగా నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



*దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
మండలంలోని పార్కెలగండి బాలుర పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బాలికలకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించగా ఎంఇఓ కీసరి లక్ష్మి, ఎంపిడిఓ రవీందర్‌రెడ్డిలు ప్రారంభించారు. సుమారు 14 పాఠశాలలకు చెందిన 320 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈక్రమంలో ఎంఇఓ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపిక చేసిన క్రీడాకారులు జోనల్‌స్థాయిలో ఆడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, సాగర్, నోడల్ ఆఫీసర్ జగపతి, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి



*దమ్మపేట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*
మధ్యాహ్నభోజన కార్మికులు పెండింగ్ వేతనాలు, కోడిగుడ్లు బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్‌చేశారు. బుధవారం ప్రదర్శన నిర్వహించి ఎంఇఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎన్నికల హామీ మేరకు రూ.10వేల వేతనం, ఇతర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, కుమారి, జ్యోతి, బూదెమ్మ, శ్రీదేవి, జయ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## తోపుడు బండి వితరణ

వైరా, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారం చేసుకుంటున్న నిరుపేద మహిళలు అయిన మాటూరుపేటకు చెందిన గుత్తికొండ వసంతకుమారి, నిమ్మతోట జయమ్మలకు ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా ఐ హాస్పిటల్ నందు వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ జీవనోపాధి కోసం నిరుపేదలు అయిన మహిళలకు వ్యాపారం చేసుకునే నిమిత్తం అందించామని వివరించారు. గతంలో కూడా ఎంతోమందికి దాదాపు 20కు పైగా తోపుడు బండ్లను అందించామని ఆయన తెలిపారు. సద్వినియోగం చేసుకొని వ్యాపార అభివృద్ధిలో కుటుంబం ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జివిస్సీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, దాస్, జిల్లా



క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, చింతోజు నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాదరావు, షేక్ జాని, వుంద్రు అజయ్‌బాబు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఘనంగా మట్టి గణపతి విగ్రహ నిమజ్జనం

వైరా, సెప్టెంబర్18,(ప్రభాతవార్త):

వైరా నియోజకవర్గ కేంద్రంలో వాసవి యూత్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 9 అడుగుల మట్టి గణపతి విగ్రహం నిమజ్జన కార్యక్రమం వైరా పట్టణంలోని శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. వైరా వాసవి కళ్యాణ మండపంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పది అడుగుల మట్టి విగ్రహాన్ని





ఏర్పాటు చేసి 11 రోజులపాటు గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ సాంప్రదాయ బద్ధంగా మహిళలు కోలాట దళం కర్ణాటక డోలు డప్పు వాయిద్యాలతో గణపతి విగ్రహం శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రసాదంగా ఏర్పాటు చేసిన లడ్డును వేలం పాట నిర్వహించారు. లడ్డ వేలంపాటలో వైరా పట్టణానికి చెందిన కొణతాలపలిన నగేష్‌రూ. 51116లకు లడ్డూను దక్కించుకున్నారు. గణపతి హుండీ పాటను రూ. 28116లకు మిట్టపల్లి నాగేశ్వరరావు హుండీని దక్కించుకున్నారు. శోభయాత్ర అనంతరం సోమవరం నల్ల చెరువులో మట్టి గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. గణపతి శోభయాత్రలో ఆర్యవైశ్య జిల్లా ప్రముఖులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, నూకల వాసు, నూకల ప్రసాదరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వెంపటి రంగారావు, కొప్పురావూరు శబరినాథ్, మిట్టపల్లి సత్యంబాబు, నంబూరు రామారావు, వజినేపల్లి చక్రవర్తి, వనమా వెంకటేష్, గజ్జల కృష్ణమూర్తి, లగడపాటి బోస్, మిట్టపల్లి శ్రీమన్నారాయణ, రంగా సింహాద్రి, పెనుగొండ రామారావు, నంబూరు శ్రీను, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, కొత్తూరు



రమణ, నర్సింహారావు, నూకల అన్నపూర్ణ, గజ్జల మణి, రంగా, యూన్సి, వనమా మణికుమారి, మిట్టపల్లి మంజుల, ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# యూత్ టూరిజం క్లబ్ ఏర్పాటు చేయాలి

## డిఐఈఓ రవిబాబు

కారేపల్లి, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త) :

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవిబాబు సందర్శించారు కళాశాల పనితీరు అకాడమిక్ ఇతర అంశాలపై ప్రిన్సిపాల్ విజయ కుమారి సిబ్బందితో చర్చించారు కళాశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు ఎంసెట్ జే ఈ ఈ ఎంట్రేన్స్‌కు సంబంధించిన



రికార్డులను పరిశీలించారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు ఎంసెట్ జే ఈఈ ఎంట్రేన్స్‌కు సంబంధించిన ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేయాలని, కళాశాలకు ప్రతిరోజు రెగ్యులర్గా విద్యార్థులు హాజరయ్యేలా పరిశీలించాల్సి ఉంటుందని వివరించారు అదేవిధంగా విద్యార్థుల వసతి గృహాల్లో పరిస్థితి ఇతర అంశాలను పర్యవేక్షించాలల్సి ఉంటుందని అన్నారు కళాశాలలో యూత్ టూరిజం క్లబ్ ఏర్పాటు చేయాలని వాటికి సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం శిథిలావస్థకు చేరుకున్న కళాశాల భవనాలను పరిశీలించారు మరమ్మత్తులకు సంబంధించి నివేదికల కనుగుణంగా అధికారులకు ప్రతిపాదన పంపుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కొండపల్లి శేషు ప్రసాద్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదంలో స్టేఉన్న రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు

కారేపల్లి, సెప్టెంబర్ 18,, (ప్రభాతవార్త) :

మా కుటుంబానికి సంబంధించి భూమివాదం కోర్టులో ఉన్న క్రమంలో అట్టి భూమిపై స్టే ఆర్డర్ ఉన్న రెవెన్యూ అధికారులు సంబంధిత భూమిని రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని బాధిత కుటుంబ సభ్యులైన మనుమలు ఆ లోతు అశోక్ ఆలోత్ కిషోర్ అన్నారు కారేపల్లి లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన ఆలోతు జిజి కి ముగ్గురు కుమారులైన చందర్ రామచందర్ మోహన్లు అన్నదమ్ములని తెలిపారు రామచందర్ కుమారులైన మేము జిజాని మా నాయనమ్మ అని ఆమెకు సంబంధించి 56 బై ఉ సర్వే నంబర్ యందు ఐదు ఎకరాల భూమి ఉందన్నారు మా నాయనమ్మ పోషణ కోసమని మా నాన్న రామచందర్ ప్రతినెల వెయ్యి రూపాయలు మెయింటేనెన్స్ కింద 2010 సంవత్సరము నుండి అందజేస్తున్నట్లు తెలిపారు అయితే ఆ భూమికి సంబంధించి అన్నదమ్ముల మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాల ఫలితంగా భూమి విషయమై కోర్టులో కేసు వేసినట్టు తెలిపారు భూమికి సంబంధించి వివాదం పై కోర్టులో కేసు నడుస్తున్న క్రమంలో 2022 ఆగస్టు 6 వ తేదీన వివాద భూమిపై స్టే ఆర్డర్ వచ్చింది అన్నారు కాగా 2024 మార్చి నెల 14వ తేదీన అన్నదమ్ముల సమ్మతి లేకుండానే స్థిరాస్తి



బ వ ా వ ా న్ దస్తావైజు ఆలోత్ మోహన్ పేరిట నా ల ం గ్ ం ఎ క ా ర ా ల క ు అ గ్ ి వ ె ం ట్ రాపించి భూమి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు ఈ విషయమై మండల రెవెన్యూ అధికారిని అడగగా పొంతన లేని సమాధానమిచ్చినట్టు తెలిపారు ఈ విషయమై రెవెన్యూ అధికారుల తీరుపై అనుమానాలు ఉన్నాయని తెలిపారు భూమికి సంబంధించి చేసిన రిజిస్ట్రేషన్ రద్దుచేసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఎర్రుపాలెం నుంచి హైదరాబాద్‌కు బస్సు సర్వీస్

ఎర్రుపాలెం, సెప్టెంబరు 18, (ప్రభాతవార్త):

ఎర్రుపాలెం నుంచి హైదరాబాద్ ప్రగతినగర్ వరకు సూపర్‌లగ్జరీ బస్సు సర్వీస్‌ను నడపనున్నట్లు డిపో మేనేజర్ శంకర్‌రావు తెలిపారు. ప్రతిరోజూ రాత్రి 9.30గంటలకు ఎర్రుపాలెం నుంచి ఈ బస్సు సర్వీస్‌ను నడపటం జరుగుతుందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వరద బాధితులకు న్యాయం చేయండి



ఎర్రుపాలెం, సెప్టెంబరు 18, (ప్రభాతవార్త):

మండలంలోని చొప్పకట్లపాలెం, కొత్తపాలెం తదితర గ్రామాల్లో నిజమైన వరద బాధితులకు నష్టపరిహారం అందించడంలో అన్యాయం జరిగిందని, నష్టపోయిన వారికి తక్షణమే న్యాయం చేయాలని ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు కూరపాటి ప్రభాకర్‌మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు బాధిత కుటుంబసభ్యులతో కలిసి నిరసన తెలిపారు. తహసీల్దార్ ఎం.ఉషాశారదకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు సాయంగా ప్రభుత్వం ఇచ్చిన నిత్యావసర సరుకుల కిట్లను అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. చొప్పకట్లపాలెం, కొత్తపాలెం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకుల కిట్లు పాడైపోయాయన్నారు. తక్షణమే ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్, నాయకులు సగ్గుర్తి శ్యాంప్రసాద్, సుధీర్, బొక్కా రమేష్, పల్లెకంటి సత్యం, వడ్లకుంటి సామేలు, ఆరుకుట్ల బాబూరావు, బాధితులు పాల్గొన్నారు.

## 19,20తేదీల్లో మండలస్థాయి పాఠశాలల క్రీడలు



ఎర్రుపాలెం, సెప్టెంబరు 18, (ప్రభాతవార్త):

ఈనెల 19,20తేదీల్లో మండలస్థాయి పాఠశాలల క్రీడలు జరుగుతాయని క్రీడల కన్వీనర్ జీవీఎన్.రాజు తెలిపారు. బుధవారం స్థానిక జడ్పీఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల స్థాయిలో 17-14బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు జరుగుతాయని మొత్తం 300మంది క్రీడాకారులు, 15మంది క్రీడల నిర్వహణ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రీడల్లో భాగస్వాములవుతారని తెలిపారు. ఎర్రుపాలెం హైస్కూల్‌లో పనిచేసిన గణిత ఉపాధ్యాయుడు పెరుమాళ్ల శ్రీను ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో ఆయన పేరున ఎస్‌జిఎఫ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో ప్రభాకర్ పరిశీలకుడిగా వ్యవహరించనున్నారని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో సీమంతాలు

### పోషణ అభియన్ కార్యక్రమంలో సీడీపీవో



*సత్తుపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*
పోషణ్ అభియాణ్ మాస కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సర్కిల్ కిష్టాపురం, అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో సీడీపీవో ఎన్. కనకదుర్గ హాజరై బుధవారం గర్భిణీలకు సీమంతాలు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల రోజులు పోషణ్‌మాస కార్యక్రమాలు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని ఆదేశించడంతో గత కొన్ని రోజుల నుండి ప్రాజెక్టు పరిధిలో 8 సర్కిల్స్‌లోని పోషణ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వం గర్భిణిలకు, బాలింతలకు, పిల్లలకు అందిస్తున్న బలమైన పోషక ఆహార పదార్ధాల గురించి సిడిపివో ఎన్. కనకదుర్గ ఆయా కేంద్రాల్లో వివరిస్తున్నారు. కిష్టాపురం కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణిలకు సూపర్ వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. అనంతరం పోషణ అభియాన్ మాస కార్యక్రమంపై తల్లులు, పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రతిరోజు ప్రభుత్వం అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని కేంద్రానికి వచ్చి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తినాలని, దీంతో పాటు పిల్లలకు వివిధ రకాల పోషక విలువలతో కూడిన పదార్థాలను కేంద్రానికి వచ్చి తీసుకోవాలని సిడిపివో అన్నారు. అదే విధంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తల గురించి ఈ సందర్భంగా పీవో కనకదుర్గ వివరించారు. ఈ సీమంతాలకు కావాల్సిన చీరలు, పూలు, పండ్లు ఈవో సభ్యురాలు ఎన్. నాగమణి వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు రమాదేవి, చిలకమ్మ, ఆయాలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆరోగ్య సేవలందిస్తా

### రాష్ట్ర ఐజేయు హెల్త్ కమిటీ సభ్యుడిగా ఖాదర్ ఏకగ్రీవం
### సత్తుపల్లి ప్రెస్ క్లబ్, టియుడబ్ల్యూజే, ఐజేయు అభినందనలు



*సత్తుపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:*
ఖమ్మంజిల్లా , సత్తుపల్లికి చెందిన ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ ఎస్‌కె. ఖాదర్‌బాబాకు ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాదులోని బషీరాబాగ్ టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఖాదర్‌ను హెల్త్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్‌ఆలీ, రామ్‌నారాయణలు మరియు పలువురు సంఘ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నిక పట్ల ఖాదర్‌కు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రిలో జర్నలిస్టులకు అందుతున్న ఆరోగ్యసేవలు, ప్రభుత్వం వారికి అందిస్తున్న రాయితీలు, హెల్త్ కార్డు యొక్క ఉపయోగాలు తదితర అంశాలపై ఈ హెల్త్ కమిటీ పర్యవేక్షిస్తుంది. తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా సత్తుపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎస్‌కె. ఖాదర్‌బాబా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఐజేయు అధ్యఓ, కార్యదర్శులు పివి. రామారావు, చక్రపు త్రిమూర్తులు మరియు ఉపాధ్యక్షులు భట్ర శ్రీను, జాయింట్ సెక్రటకీ ఐ. శ్రీనివాసరావులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో హెల్త్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా నియమించినందుకు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ ఆలీ, రామ్‌నారాయణలకు సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఐజేయు ప్రత్యేక అభినందనలు తెలిపింది. అభినందనలు తెలిపిన వారిలో తోట అశోక్, విష్ణు రామప్రసాద్, పూరేటి శ్రీనివాసరావు, జెమినీ సతీష్, మున్నీర్, నిమ్మగడ్డ శ్రీకాంత్, రామకృష్ణ, కిన్నెర వెంకట రమణ, రాంబాబు, జంగం కిరణ్, తదితరులతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు మిత్రులు అభినందనలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# పెనుబల్లి ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్య నిపుణులను నియమించాలి

### - ఎమ్మెల్యేకు ప్రజా సంఘాల నాయకుల వినతిపత్రం



*పెనుబల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*
యాభై పడకల పెనుబల్లి వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య నిపుణులను నియమించాలని కోరుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు బుధవారం ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు కాటినేని శ్రీనివాసరావు, చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, బీరెల్లి లాజరు తదితరులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన, ఆదివాసీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వైద్యం కోసం ఈ ఆసుపత్రిపై ఆధారపడతారని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో డెలివరీలు విస్తృతంగా జరిగే విధంగా ప్రజల్లో విశ్వాసం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న పిల్లల డాక్టర్ లేకపోవడం వలన ఖమ్మం వెళ్ళాలి వస్తుందని పేర్కొన్నారు. డెలివరీల అనంతరం నవజాత శిశువులను పరీక్షల కోసం దూర ప్రాంతాలకు తీసుకువెళ్ళాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంక్యులేటర్ సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. డెంటల్, ఆర్థో డాక్టర్లు ఉన్నప్పటికీ ఆ విభాగంలో శస్త్ర చికిత్స పరికరాలు లేకపోవడం వలన మెరుగైన వైద్య సదుపాయాలు లభించడం లేదన్నారు. ఇక్కడ సర్జన్ డాక్టర్ లేక సాధారణ ఆపరేషన్లు జరగడం లేదన్నారు. బ్లడ్ బ్యాంక్ పనిచేసే విధంగా చూడాలన్నారు. రక్త పరీక్షా కేంద్రంలో కూడా ప్లేట్లెట్ కౌంట్, సిబిపి మిషన్లను ఏర్పాటు చేయడంతో పాటు మరో టెక్నీషియన్‌ను నియమించాలని కోరారు. విశాలమైన ఆసుపత్రి మైదానంలో పొదల్లా పెరిగిన చెట్లను తొలగించి, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మైదానాన్ని అభివృద్ధి పరచాలని కోరారు. ఆశక్తి ఉన్న సామాజిక కార్యకర్తలతో అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయాలని కోరారు.

# నగదు, దుస్తులు కలెక్టర్‌కు అందజేత



*తల్లాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*
నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ విజ్ఞప్తి మేరకు తల్లాడ మండలంలో లక్షా ముప్పై వేల నగదు డిడి తీసి కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి వెల్లడించారు. అలాగే మండల వ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శులు 440 చీరలు, చిన్న పిల్లలకు 190 డ్రెస్‌లు, 80 షీ షర్ట్స్, 80 జాకెట్లు, క్వింటా బియ్యం సేకరించడం జరిగిందని, వీటిని గురువారం ఉదయం కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సహకరించిన మండల ప్రజలకు ఎంపిడిఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, సూపరెండెంట్ వాణి శ్రీ పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మున్నేరు వరద బాధితుల సహాయార్ధం బత్తులపల్లి గ్రామపంచాయితీ బియ్యం వితరణ





*కల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*
కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామ పంచాయితీలో ఖమ్మం మున్నేరు వరద బాధితులకు మేము సైతం అంటూ బత్తులపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వయంగా ఆరు క్వింటాళ్ల 25 కేజీల బియ్యాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ భాగం నీరజా చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దాతలు అక్కిరెడ్డి యేసురెడ్డి, పొదిలి వెంకటేశ్వర్లు, జంగా చిన్న పిచ్చిరెడ్డి, శీలం శ్రీనివాస్‌రెడ్డి, కత్తి మాధవరెడ్డి, వేల్పుల నానయ్య, లక్ష్మీనరసింహా, నరసింహ రైస్‌మిల్, కత్తి కృష్ణారెడ్డి, కొర్రా నరసింహారావు, తలపురెడ్డి పుల్లారెడ్డి (కప్పలబంధం) తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్టియన్ ఛైర్మన్‌ను కలిసిన పాస్టర్లు



*కల్లూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర క్రిస్టీయన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్‌జాన్‌కు హైద్రాబాద్‌లో బుధవారం అసోసియేషన్ ఆప్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలను ఆధ్యాత్మికంగా నడిపించుటకు పాస్టర్లకు గౌరవ వేతనం అందించి ఆదుకోవాలని, నూతనంగా నిర్మించే మందిరాలకు అనుమతులు ఇవ్వాలని, ఆర్థిక సహాయం కూడా చేయాలని, క్రైస్తవులకు స్మశాన వాటికల కొరకు స్థలం ఇప్పించాలని, ఆర్ధికంగా బలపడేందుకు ఋణాలను అందించాలని తదితర సమస్యలతో కోరిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ అధ్యక్షులు డేవిడ్‌రాజు, తేళ్ళ ఎబినేజర్, గౌరవ సలహాదారులు తేళ్ళూరి సంజీవరావు, దయాకర్‌రావు, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడులో పోషణమాసోత్సవాలు

*తల్లాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామపంచాయితీ నందు బుధవారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయితీ కార్యదర్శి పద్మావతి పాల్గొని అన్నప్రాసన, అక్షరాభ్యాసం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఆదిలక్ష్మి, శ్రావణి, ఎడబ్ల్యూటి పి. భవాని, కె. మాధవి, జే. సంతోషం, బి. కళావతి, ఆశా కార్యకర్త సీహెచ్. చైతన్య, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి నమూనాల సేకరణ - త్రాగు నీరు వినియోగం పై అవగాహన

### సురక్షితమైన నీటితో ఆరోగ్య సంరక్షణ

*కామేపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని ఆర్యేపురం, కామేపల్లి ,ఊట్కూరు, జోగ్గూడెం గ్రామాల్లో నీటి నమూనాలను బుధవారం సేకరించారు. ఖమ్మం ల్యాబ్ కు చెందిన షేక్ జానీ పాషా నమూనాలను నాణ్యత పరీక్ష నిమిత్తం సేకరించారు. మిషన్ భగీరథ నీటి వినియోగం సురక్షితం, ఆరోగ్యదాయకం అన్నారు. మినరల్ వాటర్ వద్దు మిషన్ భగీరథ నీరు ముద్దు అని మాస్టర్ రిసోర్స్ పర్సన్ చిలుముల రమేష్ అన్నారు. సురక్షితమైన నీటితో ఆరోగ్య సంరక్షణ అని స్పష్టం చేశారు. సురక్షితమైన నీటివినియోగం వలన కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించి చైతన్య



పరిచారు. క్లోరినేషన్‌పై పంపు ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఎల్. నాగలక్ష్మి, వత్సవాంఖ



రవికుమార్, నరసింహా, ఎం. వెంకటేశ్వర్లు, పంప్ ఆపరేటర్లు మేకల రామారావు, జర్పుల హేమ్లా, పోలేపల్లి వెంకటేశ్వర్లు, పెరుగు శ్రీను, లైన్మెన్‌లు కే. సంపత్, కె. వినయ్‌కుమార్, అంగన్వాడి టీచర్ లక్ష్మీ, పంచాయితీ సిబ్బంది వర్ల ఇసాక్, జర్పుల దశరద్ నాయక్, ఏపూరి ఉపేందర్, వెంకన్న

# కామేపల్లి పీహెచ్సీని సందర్శించిన జిల్లా డిఐవో

### ఇమ్యునైజేషన్ ప్రక్రియ పర్యవేక్షణ

*కామేపల్లి, ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చందునాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డాక్టర్ నెల్లూరి చందన, వైద్య సిబ్బంది పనితీరు అభినందనీయమన్నారు. క్రమం తప్పకుండా



టీకాలను తీసుకోవడం ఆరోగ్యదాయకం అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో సుధారాణి, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సులు పుష్పలత, దీనా కుమారి, ఫార్మసిస్టులు కొత్తపల్లి కృష్ణారావు, సిరాజ్ ఉన్నిష బేగం, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఏఎన్ఎంలు వెంకటరమణ, ఉషారాణి, మాజీ పంచాయతీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు





*కామేపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నుండి క్రీడా పోటీలు మండల స్థాయిలో నిర్వహించనున్నటు పాఠశాల హెచ్ఎం, క్రీడా పోటీల నిర్వాహక కన్వీనర్ ఏ.శైల బుధవారం తెలిపారు. అన్ని పాఠశాలల యాజమాన్య ప్రధానోపాధ్యాయులు బాల, బాలకలను క్రీడ పోటీల్లో పాల్గొనే విధంగా చూడాలని కోరారు. 19న బాలికలకు, 20న బాలురకు పోటిలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. క్రీడా పోటీలలో విద్యార్థినిని విద్యార్థులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని, అందుకు అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఆమె కోరారు. క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు వెల్లడించారు.

## గ్రామాల్లో వైద్యశిబిరాలు

*కరకగూడెం, ప్రభాతవార్త:*

కరకగూడెం పిహెచ్‌సి వైద్యాధికారి డా. కారం మధు ఆద్వర్యంలో బుధవారం మండలంలోని రేగళ్ల, అల్లేరుగూడెం గ్రామాల్లో వైద్యశిభిరాలు నిర్వహించి రేగళ్ల 32, అల్లేరుగూడెంలో 36 మందిని పరీక్షించి రేగళ్లలో ఇద్దరు, అల్లేరుగూడెంలో నలుగురు జ్వరంతో ఉండగా వారికి రక్త పరీక్షలు నిర్వహించి వారికి సాధారణ జ్వరమని నిర్ధారించి మందులు అందజేశారు. అలాగే గ్రామాల్లో నిల్వ ఉన్న నీటి తొట్లు, కొబ్బరి చిప్పలు పరిశీలించి, నిల్వ ఉన్న నీటిని పడవేయడం జరిగింది. త్రాగు నీటిని కూడా పరిశీలించి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని వారికి సూచించారు, గ్రామస్తులకు ఈ సీజన్‌లో దోమలవల్ల వచ్చే వ్యాదులు అవగాహన కల్పించారు. వ్యాధుల బారిన పడకుండ ఉండేందుకు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతపై వారికి వివరించారు. జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండ వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ పోలెబోయిన కృష్ణ. ఎమ్‌సిహెచ్‌పి రమాదేవి. హెచ్ఎ నర్సింహారావు, కృష్ణ, మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు...

## 30 క్వింటాళ్ళ బియ్యం సేకరణ



*తల్లాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపు మేరకు గొల్లగూడెం, తల్లాడలో 30 క్వింటాళ్ళ బియ్యాన్ని సేకరించి క్యాంప్ ఆఫీస్‌కు తరలించారు. గొల్లగూడెంలో కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, తల్లాడలో దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిశెట్టి నాగన్నల ఆధ్వర్యంలో బియ్యం సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారెడ్డి పాల్గొన్నారు.

## ఏచూరి సీతారాం మృతి దేశ ప్రజలకు తీరనిలోటు



*తల్లాడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త*

ఏచూరి సీతారాం మృతి దేశ ప్రజలకు తీరని లోటు అని సిపిఎం అఖిల భారత జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. ఇటీవల మృతిచెందిన సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఏచూరి వర్ధంతి సభ బుధవారం మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. రమేష్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఈ రోజు మన మధ్య లేకపోవడం పార్టీ అత్యంత బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట శాఖ కార్యదర్శి పేరసాని వెంకటయ్య, కూచిపూడి గోపాలరావు, ఆలస్యం బుచ్చయ్య, నున్నా శ్రీనివాసరావు, సుంకర కృష్ణయ్య, అమర్లపూడి భవాని, సూదా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఎండిపోతున్న పంటలకు వెంటనే సాగర్ నీరు సరఫరా చేయాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*



ఎండిపోతున్న పంట పొలాలకు సాగర్ నీరు సరఫరా చేసి పంటలను కాపాడాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిడెడ్డి వెల్లడించారు. బుధవారం బైరవునిపల్లి గ్రామం నందు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా స్వర్గీయ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభతో పాటు సాయుధ పోరాట మహాసభలను పసుపులేటి నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఎం జండాను కేవి రామిరెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సమావేశంలో గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శిగా పెద్దపాక మల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అలాగే, ఆరెగూడెం గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి మీగడ లింగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, పి, భాస్కరరావు, నారాయణ, జాను, వెంకటేశ్వర్లు, వీరస్వామి, చైతన్య, వేణు, గోపీనాథ్ పాల్గొన్నారు.

## ముచ్చర్ల సెల్ టవర్ వద్ద గ్రామస్తుల ఆందోళన

### జనావాస ప్రాంతం నుండి సెల్



### టవర్‌ను తొలగించాలని డిమాండ్

*కామేపల్లి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సెల్ టవర్ విషయంలో గ్రామస్తులు బుధవారం ఆందోళన నిర్వహించారు. సెల్ టవరు వలన

రేడియేషన్ ప్రభావంతో గ్రామంలోని ప్రజలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో నివాసాల మధ్య నుండి టవర్ తొలగించాలని సెల్‌టవర్ వద్ద 30 మంది గ్రామస్తులు, మహిళలు ఆందోళన నిర్వహించారు. సెల్ టవర్ వద్ద చేస్తున్న పనులను నిలిపివేయమని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఐ బి. సాయికుమార్, పోలీసులు పనులకు ఆటంక పరచవద్దని ఏదైనా ఫిర్యాదు ఉంటే పై అధికారులకు తెలియపరచాలని గ్రామస్తులను కోరారు. పనులు జరుగుతున్న టవర్ వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాగా నెలరోజుల క్రితం కూడా ఇదే విషయమై సెల్ టవర్ వద్ద గ్రామస్తులు ఆందోళన నిర్వహించడం జరిగింది.

## విఘ్నేశ్వరుడు అందరినీ చల్లగా చూడాలి

*కారేపల్లి, సెప్టెంబర్ 18,, ప్రభాతవార్త :*

విఘ్నేశ్వరుడు అందర్నీ చల్లగా చూడాలి అని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. కారేపల్లి మండలం మాణిక్యారం గుడి తండా శివాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అన్నదానాన్ని ఇమ్మడి తిరుపతిరావు ప్రారంభించారు. ముందుగా లంబోదరునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని, ఆ మహా ప్రసాదం సేవించడం అంటే ఎంతో పుణ్యం చేసుకున్నట్టు అర్థం అని అన్నారు. కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు, ఈ సాల నాగేశ్వరరావు నూనావత్

# అవినీతి, అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు

**- అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి**

**- అన్‌ఫిట్ చేయిస్తామని అక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే రూ.10 వేలు నజరానా**

**- నాణ్యత పాటించని అధికారులు, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలు**

**- విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సీఎండీ బలరాం స్పష్టీకరణ**



కొత్తగూడెం, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంత మంది అక్రమార్కులు అఆయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ బలరాం హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు. ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నంబర్‌లో లేదా మెయిల్‌కు ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై ఖచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు వారికి రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సింగరేణిలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో ఉద్యోగులు, అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధృవీకరణ పత్రాలు అందజేసి అన్‌పిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్‌ను నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయని, వీటి నాణ్యతపైన కూడా విజిలెన్స్ నిఘా పెట్టాలని సీఎండీ ఆదేశించారు. కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని, ఇందులో 272 ఎక్స్‌టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకోనున్నామని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో వినూత్నంగా బాంబ్‌మోడల్ బస్ స్టేషన్ నిర్మాణం

**- స్థల పరిశీలన చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలో వినూత్నంగా బాంబ్‌మోడల్ బస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థల సేకరణ కోసం ఇల్లెందు క్రాస్‌రోడ్, హరిత హోటల్ సైట్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కొత్తగూడెం బస్టాండ్‌ను సందర్శించి పరిశీలన చేశారు. నూతన బస్టాండ్ ఏర్పాటు విషయంపై మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్, కొత్తగూడెం ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సహాయ స్ఫూర్తి ప్రశంసనీయం

**జిల్లాకలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**నా ఖమ్మం కెఓసం నేను అనే నినాదంతో సమతా సూపర్ జెమ్స్ స్కూల్ విద్యార్థులు సేకరించిన 35వేల విరాళం అందజేత**

**చిన్నతనం నుంచే పిల్లలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి**

**స్కూల్ విద్యార్థుల నుంచి 35వేల రూపాయల విరాళాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:



చిన్నతనం నుంచి ఇతరులకు సహాయం చేయాలనే మంచి హృదయంతో ఖమ్మం వరద బాధితుల కోసం చిన్నారులు చూపించిన సహాయస్ఫూర్తి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కొనియాడారు. వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నా ఖమ్మంకోసం నేను అనే నినాదంతో కొణిజర్లకు చెందిన సమతా సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులుసేకరించిన 35వేలరూపాయల విరాళాన్ని చెక్ రూపంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించిన విద్యార్థులు సహృదయాలను ప్రశంసించారు. వరద బాధితులకు మనం అందించే సహాయం, డబ్బు, వస్తురూపంలో వారికి సహాయపడటమే కాకుండా విపత్కర సమయంలో సమాజంలోని ప్రజలంతా కలిసి మనకు సహాయం చేస్తున్నారనే ఆత్మస్థైర్యం బాధితుల్లో పెరుగుతుందని, వరద బాధితుల సహాయార్థంపై స్కూల్ విద్యార్థులు ఆలోచించడం మంచి విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. చిన్నతనం నుంచే సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ పిల్లలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను అభినందించారు. ఇతరులకు సహాయం చేయాలనే ఉద్దేశం చిన్నప్పటి నుంచే పిల్లలో మనం నాటాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొణతం ఉమాశంకర్, ఉపాధ్యాయులు కుంచేటి స్రవంతి, నంజాల సాయి, విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పలు మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలంలోని పలు మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు జరిగాయి. మండలంలోని బూర్గంపహాడ్, సారపాక, రెడ్డిపాలెం, మొరంపల్లి బంజర్, లక్ష్మీపురంలోని మెడికల్ షాపులలో పలు షాపులలో తనిఖీలు చేయగా కొన్ని షాపులలో లోపాటు ఉన్నట్లు గుర్తించారు. రిజిష్టర్ నిర్వహణ, అమ్మకపు, కొనుగోళ్ల బిల్లులు, ప్రిస్క్రిప్షన్ పైన మందులు అమ్మకాలు, ఫార్మాసిస్టు అందుబాటులో ఉండడం, నిర్దేశించిన ధరలకే మందుల అమ్మకాలు, నియంత్రిత అమ్మకపు మందులు, రిఫ్రిజిరేటర్ల నిర్వహణ, కాలం చెల్లిన మందుల అమ్మకం మొదలైన అంశాలను ఆరా తీసారు. లోపాలు గుర్తించిన మెడికల్ షాపులకు తాఖీదులు అందించి వారి వివరణ కోరి తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ తనిఖీలు నిరంతరం జరుగుతాయని హెచ్చరించారు. ప్రతి మెడికల్ షాపు కూడా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940 నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయండి



**- జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన**



కొత్తగూడెం, సెప్టెంబర్ 18 - ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి అసెంబ్లీ ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటరు జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలో 484 పంచాయతీలు ఉన్నాయని, అందులో ఐదు పంచాయతీలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం లేదని ఆమె తెలిపారు. భద్రాచలం డివిజన్‌లో సీతానగరం, శాంతినగరం, భద్రాచలం, బూర్గంపాడులకు సంబంధించి సారపాక, ఐటీసీలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 18 తేదీన జిల్లా స్థాయి రాజకీయ పాఈర్టల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి 19వ తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, అన్ని పార్టీల ప్రతినిధులు మండల , గ్రామస్తాయి ప్రజలలో అవగాహన కల్పించి తమ ఓటు ఉందో లేదో పరిశీలన చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు తెలపాలని, అట్టి అభ్యంతరాలపై జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 26వ తేదీన నివేదిక సమర్పిస్తారని అన్నారు. 28వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని, తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నుంచి సలిగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, బీజేపీ నుంచి నోముల రమేష్, అన్నవరపు సత్యనారాయణ, యెర్రా కామేష్, వంఎజన్ కుమార్, భద్రాచలం డీఎల్‌పీవో సుధీర్‌కుమార్, కొత్తగూడెం డీఎల్‌పీవో రమణారావులు పాల్గొన్నారు.